PRGI Regd. No : APTEL/26/A4268

# సలాం ప్రొద్దుటూరు

తెలుగు మాసపత్రిక





PUBLISHED: YSR KADAPA DISTRICT | సంపుటి : 01 | సంచిక : 01 | ఎడిటర్: బి.ఎస్.ఖాజామొహిద్దీన్ | మే 2026 | పేజీలు : 16 | వెల: రూ. 11/-

# సైబర్ నేరాలపై కఠిన చర్యలు

**- జీరో ఎఫ్ఐఆర్ అమలు**

**- గోల్డెన్ అవర్ వినియోగం**

**- సైబర్ పెట్రోలింగ్‌కు ఆదేశం**



అమరావతి : రాష్ట్రంలో పెరుగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయడానికి జీరో ఎఫ్ఐఆర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సైబర్ నేరాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరగాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు సైబర్ వార్ రూమ్‌కు ఫోన్ చేసిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానం అమల్లో ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత బ్యాంకులను అప్రమత్తం చేసి, గోల్డెన్ అవర్ సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. నేరగాళ్ల అకౌంట్ల నుంచి డబ్బులు బదిలీ చేసుకునే అవకాశం లేకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో సమయస్ఫూర్తి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించడం ద్వారా భారీ ఆర్థిక నష్టాలను నివారించవచ్చని అన్నారు. సైబర్ మోసాలకు గురైన ప్రజలకు వేగంగా సహాయం అందేలా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ మాదిరిగానే సైబర్ పెట్రోలింగ్ వ్యవస్థను కూడా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆన్‌లైన్ వేదికల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. సైబర్ నేరగాళ్ల వ్యూహాలను ముందుగానే గుర్తించి ప్రజలు వారి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి అన్నారు. బ్యాంకింగ్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారంతోనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె సాయిప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఈగల్ చీఫ్ ఏకే రవికృష్ణ, స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# మహానాడు విజయానికి లోకేశ్ వందనం

**- అందరి కృషికి అభినందన**

**- హైబ్రిడ్ నిర్వహణకు ప్రశంసలు**

**- మహిళా రిజర్వేషన్ చర్చనీయాంశం**



విజయవాడ: తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మహానాడు--2026 విజయవంతంగా ముగియడంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహానాడు విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని పేర్కొన్నారు. కోట్లాది మంది తెలుగుదేశం కుటుంబ సభ్యుల ఆశీస్సులతో తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టానని, ఆ తర్వాత నిర్వహించిన తొలి మహానాడు ఇదేనని చెప్పారు. మహానాడు--2026 విజయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్ సిబ్బంది, సాంకేతిక బృందాలు, మైటీడీపీ, ఐటీడీపీ, అనుబంధ సంఘాలు, మీడియా ప్రతినిధులు, సామాజిక మాధ్యమాల అభిమానులు, ప్రవాసాంధ్రులు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ అంకితం చేస్తున్నానని లోకేశ్ తెలిపారు. ప్రతి ఒక్కరి సమిష్టి కృషి వల్లే ఈ కార్యక్రమం ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. మొదట మహానాడును నెల్లూరులో నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, ప్రధాని పిలుపు నేపథ్యంలో అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలో నిర్వహించినట్లు లోకేశ్ వెల్లడించారు. పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేసుకుని కార్యక్రమాన్ని మరింత విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లగలిగామని అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నుంచి నేర్చుకున్న పాఠమని చెప్పారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు కొత్త చరిత్ర సృష్టించిందని లోకేశ్ పేర్కొన్నారు. సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా కార్యక్రమాన్ని ప్రతి ఇంటికీ, ప్రతి గ్రామానికీ చేరవేయగలిగామని అన్నారు. ఇప్పుడు ప్రతి ఇల్లు, ప్రతి పల్లె మహానాడుకు వేదికగా మారిందని వ్యాఖ్యానించారు. పార్టీ సందేశం రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తృతంగా చేరిందని తెలిపారు. ఈ మహానాడులో మహిళల రాజకీయ సాధికారతకు సంబంధించిన కీలక తీర్మానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని లోకేశ్ అన్నారు. 2029 ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే స్థానాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్న నిర్ణయం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని పేర్కొన్నారు. మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యం కల్పించాలన్న పార్టీ సంకల్పానికి ఇది నిదర్శనమని చెప్పారు. మహానాడు విజయంతో పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ ముందుకు సాగుతుందని, మహానాడులో తీసుకున్న తీర్మానాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. కార్యకర్తల అంకితభావం, ప్రజల విశ్వాసంతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆర్టీఐ కార్యకలాపాలపై సమీక్ష



హైదరాబాద్ : రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ చీఫ్ కమిషనర్, కమిషనర్లు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్‌లో బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలు, కమిషన్ కార్యకలాపాలు, ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలపై ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర సమాచార హక్కు ప్రధాన కమిషనర్ జి చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, దేశాల భూపాల్ పాల్గొన్నారు. కమిషన్ పనితీరు, ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా అందుతున్న సేవల గురించి ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక సమర్పించినట్లు సమాచారం. గత ఏడాది కాలంలో సమాచార హక్కు చట్టం కింద వచ్చిన దరఖాస్తులు, అప్పీలు, ఫిర్యాదుల పరిష్కారం, కమిషన్ చేపట్టిన అవగాహన కార్యక్రమాల గురించి కూడా చర్చించారు. ప్రజలకు పారదర్శక పాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తోందని కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంపొందించడంలో ఈ చట్టం ప్రాధాన్యాన్ని వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ వ్యవహారాలపై అవగాహన పెరుగుతోందని సమావేశంలో అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. సమాచారాన్ని సకాలంలో అందించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. కమిషన్ పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలపై కూడా వివరాలు అందించారు. రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం అమలును మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంతో పాటు సమాచార హక్కు దరఖాస్తుల పరిష్కారంలో జాప్యాలను తగ్గించే చర్యలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. పారదర్శక పరిపాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ భేటీ సందర్భంగా కమిషన్ సభ్యులు తమకు సహకరిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సాధికారతకు కొత్త దిశ



విజయవాడ : మహిళల రాజకీయ సాధికారతకు మరింత బలం చేకూర్చే దిశగా తెలుగుదేశం పార్టీ కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర హోంమంత్రి వి అనిత పేర్కొన్నారు. మహానాడు వేదికగా 2029 ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే స్థానాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించనున్నట్లు ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆమె అన్నారు. మహిళలు రాజకీయాల్లో మరింతగా ఎదగడానికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహానేత నందమూరి తారక రామారావు మహిళల ఆత్మగౌరవానికి పునాది వేశారని హోంమంత్రి తెలిపారు. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల సాధికారతకు రాజకీయ బలం చేకూర్చారని అన్నారు.

# సిద్ధరామయ్య రాజీనామా ఆమోదం

**-డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి బాధ్యతల అవకాశం**

**-కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయంతో కీలక పరిణామం**

బెంగుళూరు : కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమర్పించిన రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ అధికారికంగా ఆమోదించారు. ఈ మేరకు రాజ్‌భవన్ నుంచి నోటిఫికేషన్ విడుదలైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం తనకు ఉన్న అధికారాలను వినియోగిస్తూ సీఎం రాజీనామాను స్వీకరిస్తున్నట్లు గవర్నర్ ప్రకటించారు. అలాగే సిద్ధరామయ్య నేతృత్వంలోని మంత్రిమండలిని తక్షణమే రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం రోజున సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను లోక్‌భవన్‌లో గవర్నర్ ప్రత్యేక కార్యదర్శికి అందజేశారు. గవర్నర్ నగరానికి దూరంగా ఉన్న నేపథ్యంలో రాజీనామా పత్రాన్ని అధికారుల ద్వారా సమర్పించినట్లు సమాచారం. అనంతరం గవర్నర్ అధికారికంగా ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో నాయకత్వ మార్పునకు మార్గం సుగమమైంది. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కొనసాగాలని గవర్నర్ సూచించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తయ్యే వరకు పరిపాలనా వ్యవహారాలను కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరిగే వరకు ప్రస్తుత వ్యవస్థ కొనసాగనుంది. ఈ పరిణామాల మధ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ హైకమాండ్‌తో ఢిల్లీలో జరిగిన చర్చల అనంతరం ఆయనను తదుపరి ముఖ్యమంత్రిగా ఎంపిక చేసే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. అధికార బదిలీకి సంబంధించిన తుది నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనేతలతో సంప్రదింపులు కొనసాగుతున్నట్లు సమాచారం. గురువారం నిర్వహించిన అల్పాహార సమావేశంలో సిద్ధరామయ్య తన రాజీనామా నిర్ణయాన్ని మంత్రులకు వివరించినట్లు తెలిసింది. పార్టీ హైకమాండ్ సూచనల మేరకు తాను ఈ నిర్ణయం తీసుకున్నానని, డీకే శివకుమార్‌ను తన వారసుడిగా చూడాలని భావిస్తున్నట్లు వెల్లడించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామంతో కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార మార్పిడి ప్రక్రియ వేగవంతమైంది. సిద్ధరామయ్య రాజీనామాతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుండగా,



డీకే శివకుమార్ అధికారికంగా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించే దిశగా వేగంగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ వ్యూహం, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, ప్రాంతీయ సమీకరణలు ఇప్పుడు ప్రధాన చర్చగా మారాయి.

# మహానాడు అంతా జగన్ నామస్మరణే

**-ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలను గాలికొదిలేశారు**

**-వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి**



సలాం ప్రొద్దుటూరు: రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు టీడీపీ నిర్వహించిన మహానాడు కార్యక్రమం మొత్తం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నామ స్మరణకే సరిపోయిందని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ లను అమలు చేయకపోవడంతోపాటు సంక్షేమ పథ కాలు, అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. ఈ కారణం గానే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తన యుడు లోకేష్ బాబు.. జగన్ నామస్మరణతోనే మహా నాడును పూర్తి చేశారన్నారు. ప్రొద్దుటూరులోని తన క్యాంప్ కార్యాలయంలో రాచమల్లు శివప్రసాదరెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో లేకుంటే తాను స్పందించేవాడిని కాదన్నారు. సంపద సృష్టించి పేద లకు పంచి పెడతానన్న చంద్రబాబు ఏ సంపదను సృష్టించారని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఎందుకు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదని, సంక్షేమ పథకాలను మంజూరు చేయ లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో రూ.కోట్లు ఖర్చు పెట్టి వర్చువల్ విధానంలో నిర్వ హించిన మహానాడు వల్ల ఎవరికి ప్రయోజనం అన్నారు. కనీసం వేదికపై అయినా కొత్తగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నామని చెప్పలేని దుస్థితి నెలకొందన్నారు. మహానాడు మొత్తం సొంత డబ్బా, పర డబ్బా, పరస్పర డబ్బా మాత్రమేనని తెలిపారు. కొత్త పింఛన్లు ఎప్పుడిస్తావు, ఫీజు రీయిం బర్స్మెంట్ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తావు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఏంచెబుతావో వేదికపై ఉందన్నారు. మాట్లాడాల్సి విద్యుత్ చార్జీల భారం తగ్గించాల ని, నిరుద్యోగ భృతి చెల్లించాలని, శ్రీ దగా డీఎస్సీపై చర్యలు తీసుకో వాలని కోరారు. గొడ్డలి పార్టీ, తల్లీ, చెల్లి అని కబుర్లు చెప్పా రన్నారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఎన్ని లక్షల కోట్ల రూపాయల అప్పులు తెచ్చారు, సంపద సృష్టించి ఎవరికి పంచి పెట్టారు అనే విషయాలపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తానని ఇచ్చిన హామీ ఏమైందని, 60 ఏళ్లు దాటి రెండేళ్లయినా ఇంత వరకు కొత్త పిం ఛన్ లేదన్నారు. తెలుగుదేశం పార్టీని ఆ పార్టీ నాయకులే మోసం చేసుకున్నారని మహానాడు ద్వారా అర్థమైందని తెలిపారు. రూ.100 సభ్యత్వం తీసుకుని పార్టీలో చేర్చుకున్నారని, సమావేశాలకు వారు రాకపోవడం తో వారి గుర్తింపు కార్డులు తెచ్చి సమావేశాల్లో స్వైప్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జనం కోసం కూలి ఇచ్చి మనుషులను పిలిపించుకున్నారని తెలి పారు. ఇలాంటి పరిస్థితుల కారణంగానే ప్రొద్దుటూ రుకు మహానాడు విజయవంతంలో ఐదో స్థానం వచ్చిందన్నారు. ప్రతి ఏడాది ఎన్టీఆర్కు భారత రత్న ఇవ్వాలని మహానాడులో తీర్మానం చేయడం టీడీపీ నేతలకు ఆనవాయితీ అయిందన్నారు. కేంద్రంలో మీరు బలపరిచిన పార్టీనే అధికారంలో ఉందని, అనుకుంటే ఎన్టీఆర్ కు భారతరత్న రాదా అని ప్రశ్నిం చారు. ఒక వేళ భారతరత్న అవార్డు ఇస్తే ఎన్టీఆర్ తర పున దానిని అందుకోవాల్సింది లక్ష్మీపార్వతి కదా అన్నారు. భారత రత్న ఇవ్వరు, వీరు తీసుకోరు అం తా జనం చూసేందుకు ఈ నాటకమని అన్నారు. జగన్ ఏనాడో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేశారని, ఈ కారణంగా వారికి రాష్ట్ర వ్యాప్తం గా ఎన్నో పదవులు ఇచ్చారన్నారు.

## సామాన్య కార్యకర్తకు వైఎస్సార్సీపీలో సముచిత స్థానం



పుల్లంపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన పార్టీ పదవుల నియామకాలలో ఉమ్మడి అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం దండ్లోపల్లి గ్రామానికి చెందిన గద్దె వెంకటేష్ను వైఎస్సార్సీపీ యువజన విభాగం జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, సామాన్య కార్యకర్త అయిన తనను గుర్తించి ఈ బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీ మిథున్ రెడ్డి, రైల్వే కోడూరు ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు, ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, కొల్లం గంగిరెడ్డి, ధ్వజారెడ్డి రాయలసీమ యువజన కోఆర్డినేటర్ హేమంత్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎలకచర్ల శివారెడ్డి తదితర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తోటి పార్టీ యువ నాయకులతో కార్యకర్తలతో సమన్వయం చేసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు సమీప మిత్రులు మాట్లాడుతూ, గతంలో కూడా పుల్లంపేట మండల సోషల్ మీడియా ఇన్చార్జిగా సేవలందించిన వెంకటేష్కు పార్టీ గుర్తింపు దక్కడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

## పోలీస్ శాఖకు మీ సేవలు చిరస్మరణీయం

కడప : క్రమశిక్షణ,అంకితభావంతో నిర్విరామంగా సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. మే నెలాఖరున పదవీ విరమణ పొందనున్న 4 మంది ఎస్.ఐలు,ఒక ఏ.ఎస్.ఐ,ఒక హెడ్ కానిస్టేబుల్ను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,తమ విధి నిర్వహణ కాలంలో ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో వీరి కృషి అభినందనీయమన్నారు. కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం మామూలు విషయం కాదని, ఎన్ని ఇబ్బందులున్నా బాధ్యత అనేది పోలీస్ శాఖలో సమస్యలను అధిగమించేలా చేస్తుందన్నారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించవచ్చని తెలిపారు.

## “పరిశుభ్రమైన రాయచోటి నిర్మాణమే లక్ష్యం”-- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి : రాయచోటి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ శాఖ చేపడుతున్న “క్లీన్ స్వీప్” ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాయచోటి ఎస్.ఎన్. కాలనీలోని సాయిబాబా వీధిలో నిర్వహిస్తున్న క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తదితర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలు, డ్రైనేజీల శుభ్రపరిచే పనులను తనిఖీ చేసి, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, తడి మరియు పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్లలోనే చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. రోడ్లు, కాలువలు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం పూర్తిగా మానుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత 40 రోజులుగా రాయచోటి పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 122 కిలోమీటర్ల డ్రైనేజీల్లో 95 కిలోమీటర్ల మేర పూడికతీత, శుభ్రపరిచే పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి వర్షాకాలానికి ముందే డ్రైనేజీ వ్యవస్థను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

# మహిమాన్వితుడు హజరత్ షా హుస్సేన్ వలీ ఖాద్రీ

**– మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన షా హుస్సేన్ వలీ దర్గా**

**– ప్రతియేటా వైభవంగా ఉరుసు ఉత్సవాలు**





సలాం ప్రొద్దుటూరు: హజ్రత్ సయ్యద్ షా హుస్సేన్ వలీ ఖాద్రి (ర.అ.), సాధారణంగా షా హుస్సేన్ వల్లిగా ప్రసిద్ధి చెందినవారు, ప్రొద్దుటూర్లోని సర్వకట్టలో సమాధి ఉన్న ఒక పూజ్యమైన సూఫీ . చారిత్రాత్మకంగా కుతుబ్ షాహీ రాజవంశ కాలంతో సంబంధం ఉన్న ఈ దర్గా, ఆధ్యాత్మిక భక్తి, శాంతి మరియు మత సామరస్యం కోసం ఒక ప్రముఖ ప్రాంతీయ కేంద్రంగా నిలిచింది. ప్రొద్దుటూరులోని హజ్రత్ సయ్యద్ షా హుస్సేన్ వలీ ఖాద్రీ (రహ్మతుల్లా అలైహి) ఒక ప్రసిద్ధ సూఫీ గురువు, పండితుడు మరియు ఇస్లాం ప్రవక్త హజరత్ మహమ్మద్ (స అ) వంశానికి చెందిన సయ్యద్ . ఆయన యమన్ దేశం మహా రాజు . రాజ్యం త్యజించి సూఫీ తత్వం బోధిస్తూ ప్రొద్దుటూరు వచ్చారు.సూఫీ తత్వానికి ప్రతీకగా నిలిచే ఈ దర్గా ప్రదేశం, తరతరాలుగా భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తోంది.ఈ దర్గా కేవలం ముస్లింలకు మాత్రమే కాకుండా, అన్ని మతాల ప్రజలకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. ప్రొద్దుటూరు, వైఎస్సార్ కడప జిల్లా పరిసర ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి, తమ కోరికలు నెరవేరాలని ప్రార్థనలు చేయడం ఆనవాయితీ. దర్గా విశేషాలునిర్మాణ శైలి వాణిజ్య కేంద్రంగా పేరు పొందిన ప్రొద్దుటూరులో ఉన్న ఈ పవిత్ర స్థలం అందమైన గోపురాలు మరియు ప్రార్థనా మందిరాలతో కూడిన ప్రత్యేకమైన సూఫీ నిర్మాణ శైలిని కలిగి ఉంది. ప్రశాంతమైన వాతావరణం, ధ్యానం మరియు ప్రార్థనలకు అనుకూలమైన ప్రాంగణాన్ని కలిగి ఉంటుంది.ప్రతి సంవత్సరం జరిగే ఉరుసు వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఈ సమయంలో ప్రత్యేక ప్రార్థనలు, గంధం సమర్పించడం మరియు ఖవ్వాలీలు (భక్తిగీతాలు) కార్యక్రమాలు భక్తులను ఆకర్షిస్తాయి.ఎలా చేరుకోవాలి?ఈ దర్గా ప్రొద్దుటూరులోని బంగారు అంగళ్ల వీధిలో ఉంది. స్థానిక రవాణా సౌకర్యాలైన ఆటోలు లేదా టాక్సీల ద్వారా పట్టణంలోని ఏ ప్రాంతం నుండి అయినా సులభంగా ఈ పవిత్ర దర్గాకు చేరుకోవచ్చు.





# ఆత్మకూరులో మహానాడు విజయవంతం

సిద్ధవటం: ఆత్మకూరు నియోజకవర్గం లో ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఊహించని రీతిలో తరలివచ్చి విజయవంతం చేశారని ఆత్మకూరు నియోజవర్గ టిడిపి పరిశీలకులు మోహన్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటంలో శనివారం మాట్లాడుతూ ఆత్మకూర్ నియోజవర్గం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, ఆధ్వర్యంలో మంత్రి కుమార్తె కౌసల్యా రెడ్డి పర్యవేక్షణలో జరిగిన మహానాడు రెండు రోజులు కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని వైసిపి ఫేక్ ప్రచారాలు మానుకోవాలని పేర్కొన్నారు నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో జరిగిన మహానాడు ను ప్రతిక్షణం అనువణువు దగ్గర ఉండి కార్యకర్తలతో మమేకమై రెండు రోజులు జరిగిన మహానాడు ను విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొనడం జరిగిందని ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన మహానాడులో కార్యకర్తలను నూతన ఉత్సాహం మొదలైంది అని మహానాడును విజయవంతం చేసిన మంత్రివర్యులకు, కార్యకర్తలకు, ఎంపీకి, నాయకులకు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిటీ ఇన్చార్జిలో, బూత్ ఇన్చార్జిలు ల కు అభినందనలు తెలిపిన, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు, శనివారం మోహన్ రెడ్డి, తెలిపారు ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 నెలలకే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి పేద బలహీన వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు రాష్ట్ర మంత్రి ఆనం నారాయణరెడ్డి పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూటమి పార్టీ దే విజయం అని వైయస్సార్ పార్టీ ప్రజా ప్రతినిధులు మహానాడు పై తప్పులు ప్రచారాలు మానుకోవాలని లేకపోతే రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని తరిమి కొడతారని తెలిపారు

# వాసవి క్లబ్ దాతల సేవలు అభినందనీయం

**–ప్రభుత్వ పాఠశాలకు రూ. 10 వేల విరాళం**

పులివెందుల: స్థానిక అహోబిలాపురం మెయిన్ గవర్నమెంట్ హైస్కూల్‌లో బుధవారం పులివెందుల వాసవి క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతా సమావేశం నిర్వహించారు. వేసవి తీవ్రత దృష్ట్యా మార్చి 1వ తేదీ నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు చల్లని మజ్జిగను అందజేస్తున్న వాసవి క్లబ్ సభ్యుల సేవా దృక్పథాన్ని పాఠశాల యాజమాన్యం కొనియాడింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వారు పాఠశాల కు రూ. 10,000/- నగదును విరాళంగా అందజేశారు. సమావేశంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని, భవిష్యత్తులో సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.వాసవి క్లబ్ చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవా భావాన్ని పెంపొందిస్తాయని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మాలేపాటి హరిబాబు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేశ శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ పబ్బతి దక్షిణామూర్తి,సరస్వతీ పథకం నిర్వాహకులు మేడం దినేష్ కుమార్,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిండుకుర్తి నాగభూషణం,రీజినల్ చైర్ పర్సన్ సగల మహేంద్ర బాబు, జోనల్ చైర్ పర్సన్ రొట్టెల వినోద్ కుమార్,క్లబ్ సెక్రటరీ పబ్బతి ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ మెంటా హరి కిషన్, సభ్యులు రాజశేఖర్ గుప్తా, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# బీటెక్ రవికి వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి

**–కూటమి ఎస్సీ నేతల డిమాండ్**

పులివెందుల : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా పులివెందులలో చోటుచేసుకున్న పరిణామాలపై కూటమి ఎస్సీ నాయకులు తీవ్రంగా స్పందించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి పై వైకాపా నాయకులు చేస్తున్న విమర్శలను వారు తప్పుబట్టారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిఅంబకపల్లి మునయ్య,ఎస్సీ సెల్ నాయకుడు మిద్దె మురళి, తాలూకా ఎస్సీ అధ్యక్షుడు బాలుడు,మాజీ కార్యదర్శిరామాంజనేయులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ లు మాట్లాడుతూ ?రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క పార్టీకో,వర్గానికో పరిమితమైన వారు కాదని,ఆయన దేశం గర్వించదగ్గ మహనీయుడని నేతలు స్పష్టం చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద వైకాపా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై బీటెక్ రవి అభ్యంతరం తెలపడంలో ఎలాంటి తప్పు లేదని తెలిపారు. పులివెందులలో వైకాపా నాయకులకు ప్రజల్లో తిరగడానికి ఏ అంశం లేకపోవడంతోనే ఇలా మహనీయుల విగ్రహాలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ?బీటెక్ రవి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని,నిజానికి అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ప్రచారం చేసి దళిత సమాజాన్ని అవమానించినందుకు వైకాపా నాయకులే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ మొదటి నుండి దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని,నిబద్ధతతో పనిచేస్తున్న బీటెక్ రవి పై బురదజల్లడం మానుకోవాలని వారు హెచ్చరించారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను రాజకీయాలకు వేదికగా మార్చవద్దని,ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఎస్సీ నాయకులు సూచించారు.

# జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి పచ్చ పత్రికకు కనపడలేదు

**–మాజీ ఎంపిపి గోగుల కోండయ్య**

వేంపల్లె : జగన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి కూటమికి చెందిన పచ్చ పత్రికకు కనపడలేదాని మాజీ ఎంపిపి గోగుల కోండయ్య, ఎంపిటిసిలు భారతి, రహంతుల్లా ఖాన్ లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను పక్కదారి పట్టించేందుకు కూటమికి చెందిన పచ్చ పత్రిక లేని పోని రాతలు రాస్తున్నట్లు ఆరోపించారు. జగన్ రెడ్డి గాలికి వదిలేసిన రోడ్డు పనులను చంద్రబాబు ప్రభుత్వం పూర్తి చేస్తున్నదని అవాస్తవం వార్తలు రాయడం సరైనది కాదన్నారు. జగన్ రెడ్డి చేసిన పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని అ వాస్తవ వార్తలు ఆంధ్ర జ్యోతి పత్రిక ప్రచురించడం పూర్తి అవాస్తవం అన్నారు. మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో వేంపల్లె ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. తర్వాత జగన్ మోహన్ రెడ్డి పాలనలో కూడ వేంపల్లె మండల వ్యాప్తంగా మరింత అభివృద్ధి జరిగిందని చెప్పారు. ప్రస్తుతం కొత్తగా చేసిన అభివృద్ధి పనులు ఏమి లేవని చెప్పారు. పత్రిక, టీవి అనేది ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కాని ప్రజలను తప్పుదోవ పట్టించేటట్లు ఉండకూడదని చెప్పారు. వేంపల్లిలో అభివృద్ధి జరిగిందంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్ల మాత్రమే జరిగిందని తెలిపారు. పెన్ను, పేపర్ చేతుల్లో ఉందని ఇష్టం వచ్చిన రాతలు రాస్తే ఊరుకునే ప్రసిక్తే లేదని చెప్పారు. రోడ్డు పనులు వైసీపీ ప్రభుత్వ పాలనలో 90 శాతం పూర్తి చేశారని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి చూపించేందుకు తాము ఆంధ్ర జ్యోతి పత్రికకు చూపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. గండి క్షేత్రానికి జగన్ మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఆలయాన్ని నిర్మిస్తే 10 లక్షలు ఖర్చుపెట్టి ఆలయాన్ని ప్రారంభం కూడా చేయలేని పరిస్థితులలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. వేంపల్లెలో ఉర్దూ ఇంటర్మీడియట్ కళాశాల, జడ్పీ హైస్కూల్, బాలికల హైస్కూల్ , బస్టాండ్, పార్కు పనులు పూర్తి కావడంతో పాటు 70 శాతం పూర్తి అయిన డిగ్రీ కళాశాల పనులు కనపడలేదా అని వారు ప్రశ్నించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కాలంలో ఎటువంటి అభివృద్ధి చేశారో చిన్న పిల్లవాడిని అడిగిన చెపుతారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా ఉండి అ వాస్తవాలను ప్రచురించడం దుర్మార్గమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిటిసి కటిక చంద్ర, మాజీ వార్డు మెంబర్లు సునీల్, నరసింహ గౌడ్, బాబయ్య, ఉమర్, వైసీపీ నేత బాబు పాల్గొన్నారు.

# తాలూకా సిఐ నరసింహారాజును సన్మానించిన ధూపం రాజు

కడప : కడప నగరంలోని తాలుకా పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి.నరసింహ రాజును బుధవారం 48 డివిజన్ కు చెందిన బేడ,బుడగ జంగం సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షులు ధూపం రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ కు పూల బుకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ధూపం రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నిరంతరం ప్రజల మాన,ప్రాణ,ఆస్తుల రక్షణ కోసం పోలీసులు అనునిత్యం శ్రమిస్తున్నారన్నారు.తాలూకా పోలీసు స్టేషన్ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన నరసింహ రాజు బడుగు,బలహీన వర్గాలకు రక్షణ ఉండి వారికి న్యాయం చేయాలని కోరారు.తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే బుడగ జంగం కాలనీలో పేద వర్గానికి చెందిన ప్రజలే అధికంగా ఉన్నారని తెలిపారు.యాచక వృత్తి, చిరు వ్యాపారాలు, కూలి పనులు చేసుకుంటూ ప్రజల జీవిస్తున్నారని తెలిపారు. నిరక్షరాస్యులైన ఇక్కడ ప్రజలకు చట్టాల గురించి అవగాహన కల్పించాలని కోరారు. సీఐ నరసింహ రాజు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సురేష్, మహేష్ పాల్గొన్నారు

# ప్రైవేట్ కు ధీటుగా సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలు

**–82% ఉత్తీర్ణత...టాప్ మార్కులతో విద్యార్థుల హవా!**

**–1000లో 987 మార్కులతో స్టేట్ స్థాయి ప్రతిభ**

పులివెందుల : ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో పులివెందుల పట్టణంలోని వైయస్ వెంకట్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను నిరూపించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి కళాశాల నుండి మొత్తం 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 199 మంది ఉత్తీర్ణులై 82% ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇది గత సంవత్సరాలతో పోల్చితే మంచి ఉత్తమ ఫలితాలు నమోదు అయ్యాయి. ద్వితీయ సంవత్సరం బై.పి.సి విభాగానికి చెందిన ఎస్ . హలీమా సాధియా అనే విద్యార్థిని 1000మార్కులకు గాను 987 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఎంపీసి విభాగంలో ఎమ్. జ్యోస్న , వై.శైలజ అనే విద్యార్థులు 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే సీఈసీ విభాగంలో ఎస్ . చైతన్య 1000 మార్కులకు గాను 952 మార్కులు, హెచ్ఈసి విభాగంలో ఆర్ . సునీత అనే విద్యార్థినీ 1000 మార్కులకు గాను 974 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకు న్నారు.ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో పి.తన్విత 470 మార్కులకు గాను 455, బై పి సి లో ఎస్ . ఆర్షియా 455 కు గాను 439, సి ఈ సి లో సి .రెడ్డి కుందన 500 లకు గాను 490, హెచ్ ఈ సి లో బి. రజిత 500లకు గాను 472 మార్కులు సాధించి సంచలన ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనపరచి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. అలాగే ఈ విధంగా జిల్లాలోనే అత్యధిక ఫలితాలను సాధించిన అధ్యాపక సిబ్బందిని ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి.ఎస్.అనిత, వై. నాగేంద్ర మ్మ , వై.రామచంద్రారెడ్డి, ఎమ్. బాలదస్తగిరి, టి. రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సంత వేలంపాట 2.51 లక్షలు

లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని నాలుగు గదులు బస్టాండ్ లో సంత వేలంపాట బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేలంపాటలో నాలుగు గదులు ఏడాది పాటు ఒక్కొక్క గదికి 2500 పాట దక్కించుకున్నారు. అలాగే లక్కిరెడ్డిపల్లి పంచాయతీలోని చిరు వ్యాపారస్తుల సంత లక్ష యాభై ఒక్క రూపాయి మండల టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఆరిఫ్ పాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సహకారంతో ఆరిఫ్ ప్రతి ఏటా వేలంపాట పాల్గొని పాట దక్కించుకొని చిరు వ్యాపారస్తులు ఎవరే గాని పంచాయతీకి డబ్బులు కట్టకుండా తనే ప్రతి ఏటా మొత్తం పంచాయతీకి నిధులు చెల్లించి పేదవారికి ఉచితంగా వ్యాపారం చేసుకోవచ్చుని ఆయన సహకరించారు. చిరు వ్యాపారస్తులు షేక్ ఆరీఫ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య ఈవోపీఆర్డి ఉషారాణి పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల నిర్మాణాలకు అభివృద్ధికి సహకరించండి

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ, మండల పరిధిలోని నూతనంగా నిర్మించబోవు మరియు ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని టిడిపి సీనియర్ నాయకుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి విజయవాడలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రితో ఆలయాల విషయాలను వివరిస్తూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు,బ్రాహ్మణపల్లి బి సి కాలనీ లో నూతన శ్రీ రామ దేవాలయం నిర్మించటానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 20 లక్షల రూపాయలు కేటాయించాలని అభ్యర్థిస్తూ, అదేవిధంగా మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామం లోని భవాని సమేత మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయానికి గత ప్రభుత్వంలో 30 లక్షలు స్థానిక ప్రజలు మాచింగ్ గ్రాంట్ కట్టియున్నారు, కావున ప్రభుత్వం దానికి సంబంధించిన నిధులు విడుదల చేయాలని వినతి పత్రాన్ని అందిస్తూ విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి తొందరలోనే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల పార్టీ కన్వీనర్ మార్తాల జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం విద్యార్థిని మండల ఫస్ట్

లక్కిరెడ్డిపల్లి : నిన్న వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సరం ఇంటర్ ఫలితాలు లో మండల టాపర్ గా కస్తూరిబా గాంధీ విద్యాలయానికి చెందిన సాయి కీర్తన 969/1000 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. అంతేకాకుండా వెంకటేశ్వర జూనియర్ కళాశాల చెందిన డి బాబు (ఎంపీసీ) 969/1000 మార్కులు తేజస్విని(. బైపిసి) 962/1000 మార్కులు సాధించి మండల ఫస్టు సెకండ్ స్థానంలో నిలిచారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల చెందిన రెడ్డి రాణి( బైపిసి) 951/1000. టి చందన ( బైపిసి) 949/1000 మార్కులు సాధించారు.ఏపీ మోడల్ కళాశాలకు చెందిన కళ్యాణి బాబు (ఎంపీసీ) 937/1000 మార్కులు సాధించారు. రుచిత (ఎంపీసీ) 1000/936 మార్కులు సాధించారు భాను శ్రీ (బైపిసి) 1000/918 పహిమ్ భాను ( బైపిసి) 1000/917 గురు శైలజ (బైపిసి)1000/916 మార్కులు సాధించారు ఇంటర్ ఫస్టియర్ లో కస్తూర్బా గురుకుల పాఠశాలకు చెందిన నవనీత (బైపిసి)455/427 మార్కులు జాలిని ( బైపిసి)455/425 మార్కులు పి కావ్య శ్రీ (బైపిసి) 455/423 మార్పులు సాధించారు ఏపీ మోడల్ కళాశాలకు చెందిన రెడ్డి చందన (సీఈసీ)500/460 మార్కులు భావన (సిఇసి) 500/445 మార్కులు అనూష (ఎంపీసీ)570/430 మార్కులు హారిక (ఎంపీసీ) 470/430 మార్పులు సాధించి సెకండ్ ఇయర్ 94 శాతం ఫస్ట్ ఇయర్ 8 శాతం టీనేత సాధించారు ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రైవేటు కళాశాల దీటుగా మంచి ఫలితాలు సాధించి ఉన్నత పదవులు అధిరోహించాలని ప్రిన్సిపల్ వరాల రమేష్ నాగలక్ష్మి రామ్మోహన్ రెడ్డిలు అభినందించారు.

# వేంపల్లె అగ్నిమాపక కేంద్రం.

**–ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బి శివరాంరెడ్డి.**

వేంపల్లె : అగ్నిమాపక వారోత్సవాల సందర్భముగా రెండవ రోజు వేంపల్లె పట్టణములో ఉన్న ప్రధాన కూడళ్ళలో, ఎన్టీఆర్ సర్కిల్ మరియు రాయచోటి బైపాస్ రోడ్డు నందు మరియు వాహనముల స్టాండు నందు ఆఫీసర్ బి . శివరామిరెడ్డి ఆద్వర్యములో సిబ్బంది, వాహనంతో వెళ్ళి అక్కడ ఉన్న ప్రజలకు, మరియు అంగడి యజమానులకు రెస్క్యూ పద్ధతులను చేసి చూపించడమైనది. అగ్నిమాపక నిరోధక చర్యల గురించి వివరముగా తెలియజేసి కరపత్రాలను పంచి అవగాహన కల్పించడమైనది అని తెలియజేశారు. కార్యక్రమములో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిప్రమాదము జరిగిన వెంటనే 101కి సమాచారం మరియు 9441768101 మరియు 8977728628 సమాచారమును తెలియజేయండి అని తెలిపారు.

# ట్రిపుల్ ఐటీ విద్యార్థుల జాతీయ స్థాయి విజయ ఘనత.

వేంపల్లె : భారత ప్రభుత్వం నిర్వహించిన ప్రతిష్ఠాత్మకమైన మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ 2026 పోటీలలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కి చెందిన 30 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తమ మేధస్సు, విశ్లేషణా సామర్థ్యం, బడ్జెట్‌పై లోతైన అవగాహనతో ప్రత్యేక గుర్తింపు పొందడం గర్వకారణంగా నిలిచింది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ఫైనల్ రౌండ్ పోటీలలో విద్యార్థులు ఉన్నత స్థాయి సంభాషణలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జాతీయ స్థాయిలో తమ ఆలోచనలు, అభిప్రాయాలను వ్యక్తపరచే అరుదైన మరియు గౌరవప్రదమైన అవకాశాన్ని పొందారు. దేశ బడ్జెట్ పై సామాన్య ప్రజలకు యువతకు సంబంధించిన కీలక అంశాలపై మరియి సమాజ అభివృద్ధికి దోహదపడే సూచనలు చేశారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను ట్రిపుల్ ఐటీ, ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమారస్వామి గుప్తా హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, మరియు అంకితభావం ఈ విజయానికి కారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో ట్రిపుల్ ఐటీ, ఆర్కే వ్యాలీ మరోసారి విద్యా రంగంలో తన ప్రతిష్ఠను చాటుకుని, విద్యార్థుల ప్రతిభను జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టిన సంస్థగా గుర్తింపు పొందిందని పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవికుమార్ తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యాధికారి రమేష్ కైలాస్, డా. కోనప్పమరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న వెంటనే స్పందిస్తా

**–బకరాపురంలో రహదారి మరమ్మత్తులు**

**–టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదరెడ్డి**

పులివెందుల : పులివెందుల పట్టణంలోని బకరాపురం థమ్సప్ గోడౌన్ ఆపోజిట్ రోడ్డు అధ్వానంగా మారి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై టీడీపీ నాయకత్వం తక్షణమే స్పందించింది.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు ఆ రోడ్డుకు బుధవారం గుట్ల మధుసూదరెడ్డి సొంత నిధులలతో మరమ్మత్తులు చేపట్టారు.గత కొంతకాలంగా ఈ దారి గుంతలమయంగా మారి వాహనదారులు,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన బీటెక్ రవి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించడంతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూగూట్ల మధుసూదన రెడ్డి స్వయంగా పర్యవేక్షించి రోడ్డు మరమ్మత్తు పనులను పూర్తి చేయించారు. ?ఈ సందర్భంగా తూగుట్ల మధుసూదన రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలే ప్రధాన అజెండాగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని,ఎక్కడ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.రహదారి మరమ్మత్తులతో ఇబ్బందులు తొలగిపోవడంతో స్థానిక ప్రజలు బీటెక్ రవి కి మరియు టీడీపీ నేత మధుసూదన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గర్భవతులకు పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన సదస్సు

**–ఆరు నెలల తర్వాత తల్లిపాలతోపాటు పోషకాహారం ఇవ్వాలి**

తొండూరు : ఆరు నెలల తర్వాత పిల్లలకు తల్లిపాలతోపాటు పోషకాహారం ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి పేర్కొన్నారు. బుధవారం తొండూరు మండల పరిధిలోని కృష్ణంగారిపల్లె,గుండ్లమడుగు గ్రామాల్లోని అంగనవాడి కేంద్రాలలో గర్భవతులు తల్లులకు పోషణ పక్వాడ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వెయ్యి రోజుల ఆరోగ్య సంరక్షణ,పోషకాహారం,గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారం,తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి సిబ్బందితో కలిసి పోషణ పక్వాడా కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు,గర్భవతులు,తల్లులు పాల్గొన్నారు.

# వైయస్ ఫ్యామిలీపై అసభ్యకర పోస్టు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**–ఎస్ఐకి ఫిర్యాదు చేసిన వైకాపా నాయకులు**

పులివెందుల : వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ భారతి రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డి, లపై ఫేస్ బుక్ లో, యూట్యూబ్ లో అసభ్యకర పోస్టులు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వైకాపా నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ వైస్ చైర్మన్ హఫీజ్, చంద్రమౌళి, రసూల్, చెన్నూరు కార్తీక్, కనక, రుషికేశవరెడ్డి, భాస్కర్ రెడ్డి, కలందర్ లు బుధవారం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తిమోతికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి, భారతి రెడ్డి, అవినాష్ రెడ్డి, వైకాపా నాయకులపై బీసీ రెడ్డి అనే ఫేస్బుక్ యూజర్, ఎం 9 న్యూస్ థింక్ ఆంధ్ర అనే మీడియా ఛానల్స్ ఇష్టానుసారంగా అసభ్యకరమైన, అవమానకరమైన, తప్పుడు ఆరోపణలతో కూడిన పోస్టులు పబ్లిక్ గా పెడుతున్నారన్నారు. ఇలాంటి వారిని వెంటనే శిక్షించాలని ఆయనను కోరారు. మా నాయకుల గౌరవాన్ని, మనోభావాలను తీవ్రంగా నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. సమాజంలో మా పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా పోస్టు చేయడం జరుగుతుందన్నారు. ఆ పోస్టులు వైకాపా పార్టీ వర్గాలలో ద్వేషం, ఉద్రికతలు రేకత్తించే విధంగా ఉన్నాయని వారన్నారు. ఈ చర్యలు భారతీయ శిక్షస్మృతిలో ఐపిసి సెక్షన్లకు లోబడ్డాయి అన్నారు. అతనిపై సెక్షన్ 504, 505, ఐ టి యాక్ట్ 2000, సెక్షన్ 66 ,67, (సోషల్ మీడియా దుర్వినియోగం) చేసిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి ఆ పోస్టులను తొలగించే విధంగా చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు చేయకుండా కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన వైసిపి నాయకులు



సింహాద్రిపురం : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం విజయవాడలోని తాడేపల్లి లో వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి , నవీన్ కుమార్ రెడ్డిమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి వారి కుమారుడు వెలుగోటి నవీన్ కుమార్ రెడ్డి తాడేపల్లిగూడెంలోని జగన్ నివాసం నందు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి వెంకటేశ్వర స్వామి చిత్రపట మోమెంటను అందజేసి కలవడం జరిగింది . ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరిస్తూ, రానున్న రోజుల్లో వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచిస్తూ, పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి

బ్రహ్మంగారిమఠం: రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి మొదటి సంవత్సరం విద్యార్థులు ఆకుల భరత్ సింహ 443, కాసా స్నేహలత 438, జేచర్ల కరుణ కుమారి 382,ఆదాని వెంకట సువర్ణ 358,భూమిక 306 మార్కులతో 95 శాతం ఉత్తీర్ణత తో బ్రహ్మంగారిమఠం మండలంలో మొదటి స్థానంలో నిలిచారు ద్వితీయ సంవత్సరం లో జస్టాది జరుషా 763 గగ్గెర ప్రసన్న 709 మౌనిక 662 కీర్తన 569 మార్కులు సాధించి విజయ్ బేరి మోగించారు ఈ ఫలితాల పట్ల కళాశాల కరస్పాండెంట్ మాజీ మంత్రివర్యులు డిఎల్ రవీంద్రారెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ యస్ కే వల్లి ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# మహా గురుకులన్నీ సందర్శించిన వైసీపీ విద్యార్థి విభాగ అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి

బ్రహ్మంగారిమఠం: బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లి గ్రామంలోని మహా గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు రోజులుగా విద్యార్థులకు కనీస వసతులు కూడా అందకపోవడం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించకపోవడం వంటి సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో మైదుకూరు నియోజకవర్గ వైసీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణ రెడ్డి , వైసీపీ నాయకులు మండల ఉపాధ్యక్షుడు ఎత్తపుసుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి యూత్ లీడర్ పసుపులేటి వెంకటేష్ రాయల్, బీసీఅధ్యక్షుడు బండి సుబ్బరాజ సోమిరెడ్డిపల్లె పంచాయతీ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఎల్లటూరి శివారెడ్డి ,భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎల్.వి న రెడ్డి ,ప్రభాస్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సందర్శన అనంతరం వారు మాట్లాడుతూ అక్కడి పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు తక్షణమే కనీస వసతులు కల్పించి మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మహా గురుకులం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే జిల్లా అధ్యక్షుడు స్వయంగా వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతారని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడకూడదని హెచ్చరించారు.

# శిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు

**–ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు**

**–ఆలయ అభివృద్ధికి సహకరించండి**



పులివెందుల : పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల గ్రంథాలయానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పుస్తకాల వితరణ



పులివెందుల : నిరుద్యోగ యువత ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి వినూత్న నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ను దృష్టిలో పెట్టుకుని,అభ్యర్థులకు అవసరమైన విలువైన పుస్తకాలను తన సొంత నిధులతో పులివెందుల గ్రంథాలయానికి బహుకరించారు. గురువారం పులివెందుల గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పాల్గొని ఈ పుస్తకాలను కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ కి అందజేశారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు మరియు రాబోయే పోటీ పరీక్షల అవసరార్థం కింది విభాగాలకు చెందిన పుస్తకాలను వితరణ చేశారు. గ్రూప్స్ పుస్తకాలు ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షల మెటీరియల్, లాపుస్తకాలు,న్యాయశాస్త్ర విద్యార్థులకు మరియు పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రంథాలు,సమకాలీన అంశాలు మరియు ప్రాథమిక విజ్ఞాన పుస్తకాలు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఆర్థిక ఇబ్బందుల వల్ల ఖరీదైన పుస్తకాలు కొనుగోలు చేయలేక ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్సీ ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత ఉద్యోగాలు సాధించి పులివెందుల పేరు నిలబెట్టాలని ఆమె కోరారు. కడప జిల్లా గ్రంథాలయ చైర్మన్ దాసరి భానుప్రకాష్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఎమ్మెల్సీ అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,పలువురు నాయకులు మరియు పోటీ పరీక్షల అభ్యర్థులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ ప్లాంట్ పనులను పరిశీలించిన ఎస్ఈ

వేముల : వేముల మండల పరిధిలోని వేల్పుల,కేకే కొట్టాల గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న రెండు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులను కడప విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమా శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. ఏడీఈ నాగేంద్ర ప్రసాద్తో కలిసి ప్లాంట్ను సందర్శించిన ఎస్ఈ శ్రీనివాసులు నిర్మాణ పనుల పురోగతిని కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ కొరతను తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ప్రాజెక్టులు అత్యంత అవసరమని అన్నారు.నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్లాంట్ను త్వరలోనే విద్యుత్ ఉత్పత్తికి సిద్ధం చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, అసిస్టెంట్ లైన్ మెన్ మజార్ భాష, కంపెనీ ప్రతినిధులు రమణ, కాంట్రాక్టర్లు శ్రీనివాసుల రెడ్డి,శివరామ్ పాల్గొన్నారు.

# కరువును జయించేందుకు ప్రకృతి సైన్యం సిద్ధం

పులివెందుల : ఈ ఏడాది రానున్న కరువు వల్ల రైతులు పంటలను నష్ట పోకుండా వారికీ ఏ పి సి ఎన్ ఎఫ్ ప్రకృతి సిబ్బంది అండగా నిలిచేందుకు అవసరమైన కార్యక్రమం చేపట్టామని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం పులివెందుల ఏ పి కార్ల్ నందు 3 రోజులు శిక్షణలో భాగంగా డి పి ఎమ్ పాల్గొని మాట్లాడుతూ ఇందుకోసం ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐ సి ఆర్ పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎలీనినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణంగా రైతులతో పంటలు సాగుచేయించి వారికీ సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువు ను ఎదుర్కొందుకు ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ప్రూఫ్ మోడల్, పీఎండ్స్, మోడల్ వేయించాలన్నారు అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.వ్యవసాయ విభాగం లో ఐసీఆర్పీ లకు పులివెందుల పట్టణంలోని వ్యవసాయ కళాశాల నందు పులివెందుల లోనిఏ పి కార్ల్ లో 3 రోజుల శిక్షణ తరగతులు జరుగుతుంది. ఈ శిక్షణ లో అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం లో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిపిఎం వసంతకుమారి, ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, మేరీ, చంద్రమౌలేశ్వర్ రెడ్డి ట్రైనర్స్ , భాస్కర్ రెడ్డి, ప్రతాప్,సునీల్, వీరనారాయణ, గంగిరెడ్డి,చంద్రమ్మ, నూర్జహాత్ , మాధవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియలో ప్రజలు భాగస్వాములు కావాలి

**-పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్**

పులివెందుల : డిజిటల్ మాధ్యమాల ద్వారా డేటా సేకరణ అందించి ప్రజలు తమ ఇంటి వివరాలను స్వయంగా ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవడం ద్వారా జన గణన ప్రక్రియలో భాగస్వాములు కావాలని పులివెందుల మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ పిలుపునిచ్చారు. పులివెందుల మున్సిపల్ కమిషనర్ మునికుమార్ పత్రికలకు అందించినటువంటి సమాచారం మేరకు జన గణన 2027 ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 30 వరకు మొదటిసారిగా పోర్టల్ ద్వారా స్వీయ గణన చేసుకుని వెసులుబాటును ప్రభుత్వం కల్పించినదని వాటిని సద్వినియోగ పరుస్తూ పురపాలక పరిధిలో శాసనమండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి స్వీయ గణన చేయడం మంచి పరిణామం అని తెలియజేస్తూ ప్రజలు పోర్టల్ లో తమ మొబైల్ తో లాగిన్ అయ్యి ఇంటిని జియో ట్యాగ్ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. మే ఒకటి నుండి 30వ తేదీ వరకు జరగబోవు జన గణన 2027 మొదటి విడతలో హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ పై ఫీల్డ్ ట్రైనర్లకు యాప్ ఉపయోగించే విధానము మరియు వివిధ పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి ప్రజల సందేహాలకు ఎలా సమాధానం చెప్పాలి ఫీల్డ్ లో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించాలని అంశాలపై ఇప్పటికే శిక్షణ అందించడం జరిగిందన్నారు.

# వేంపల్లెలో పడకేసిన పారిశుధ్యం.

**- మాటల్లో స్వచ్ఛాంధ్ర - ఆచరణలో మురికాంధ్ర.**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**

వేంపల్లె : రాష్ట్రంలోనే అతిపెద్ద మేజర్ పంచాయతీ అయిన వేంపల్లెలో కూటమి పాలన లో పారిశుధ్యం పడకేసిందని, స్వచ్ఛాంధ్ర మాటల్లో తప్ప ఆచరణలో కనిపించడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రె డ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. గురువారం వేంపల్లి మేజర్ పంచాయతీలో కాంగ్రెస్ నాయకులు పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వేంపల్లి గ్రామపంచాయతీ రాష్ట్రంలోనే అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ అని,దాదాపు 50 వేల జనాభా ఉంటుందని అన్నారు. 53 మంది పారిశుద్ధ్య సిబ్బంది,30 మంది గ్రీన్ అంబాసిడర్స్ ఉన్నారన్నారు. గత ఐదు నెలలుగా ప్రభుత్వం వీరికి జీతాలు ఇవ్వడం లేదు. 22 నెలలుగా ప్రావిడెంట్ ఫండ్ చెల్లించడం లేదు. అందువలన పారిశుద్ధ్య సిబ్బంది తమ విధులు నిర్వహించడం లేదు. మురుగునీటి కాలువలు చెత్తా చెదారంతో, ప్లాస్టిక్ వస్తువులతో పూర్తిగా పూడిపోయాయి. మురికి నీరు రోడ్లమీద ప్రవహిస్తోంది. రోడ్లమీద ముక్కు మూసుకుని నడవాల్సి వస్తోంది. పందులు, కుక్కలు, ఆవులు, దోమలు, ఈగలు మనుషులు సహజీవనం చేయవలసి వస్తోంది . డెంగు, మలేరియా, టైఫాయిడ్ అతిసార తదితర వ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్రతి నెల మూడవ శనివారం మొక్కుబడిగా,తంతుగా సాగుతున్న స్వచ్ఛంద కార్యక్రమం కూడా వేంపల్లి మేజర్ పంచాయతీలో జరగడం లేదు. సంబంధిత అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయింది. సమస్య పరిష్కారం కోసం మరొకసారి అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకుపోవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టడం జరిగిందని తులసి రెడ్డి అన్నారు. వెంటనే ప్రభుత్వం పారిశుద్ధ్య సిబ్బందికి చెల్లించాల్సిన జీతాలు చెల్లించాలని,ప్రావిడెంట్ ఫండ్ ఖాతా కింద నిధులు జమ చేయాలని, పారిశుద్ధ్య సిబ్బంది చేత, గ్రీన్ అంబాసిడర్ల చేత వాళ్ళ బాధ్యతలు సక్రమంగా నిర్వహించెటట్లు చేయాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల అసెంబ్లీ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, బద్రి, రాఘవయ్య,ఐచర్ రమణ, నామా వినయ్,వేమా రాజ, గంగాధర్, బాబావల్లి తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాగునీటి కోసమా? లేక చెన్నైకి తరలించడానికా?

**-జగన్ మోహన్ రెడ్డి పై మండిపడ్డ ఎమ్మెల్సీ భూమిరెడ్డి**

పులివెందుల : రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు.ఈ ప్రాజెక్టు రాయలసీమ రైతుల సాగునీటి అవసరాల కోసం కాదని, చెన్నైకి తాగునీటిని తరలించేందుకేనని ఆయన ఆరోపించారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2023,ఆగస్టు 11న ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అనేది చెన్నై నీటి సరఫరా (చెన్నై వాటర్ సప్లై ) మరియు రాయలసీమ తాగునీటి అవసరాల కోసం అని స్పష్టంగా ఉందని భూమిరెడ్డి వెల్లడించారు. వైయస్సార్సీపి బయట మాత్రం ఇది రాయలసీమ రైతుల సాగునీటి ప్రాజెక్టు అని, ఇది లేకపోతే సీమ అడవి అవుతుందని డబ్బాలు కొట్టుకుంటున్నారని విమర్శించారు. శ్రీశైలం డ్యామ్లో నీటి మట్టం 884 అడుగుల కంటే తక్కువగా ఉన్నప్పుడు (ముఖ్యంగా ఏప్రిల్,మే నెలల్లో) నీటిని తోడటం అసాధ్యమని, ఇలాంటి సమయంలో చెన్నైకి నీరు ఇస్తామనడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.రాయలసీమ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వైయస్సార్సీపి అబద్ధాలతో పబ్బం గడుపుతోందని,ఇప్పటికైనా వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గత కొన్ని దశాబ్దాలుగా తెలుగుగంగ ద్వారా చెన్నైకి 15 టీఎంసీల నీటిని ఇస్తున్నామని, ఇప్పుడు కొత్తగా ఈ లిఫ్ట్ స్కీమ్ పేరుతో ప్రజలను మోసం చేయవద్దని ఆయన హితవు పలికారు.

# వేంపల్లెలో గాడి తప్పిన పంచాయతీ పాలన

**- మాజీ మైనారిటీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్.**

వేంపల్లె : వేంపల్లెలో గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పిందని టిడిపి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నదని చెప్పారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చేసేందుకు చెక్ పవర్ లేక పోవడంతో వేసవిలో తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. జిల్లా అధికారులు స్పెషల్ అధికారులను నియమించిన జాడ లేని స్పెషల్ అధికారుల పాలనగా వేంపల్లె పంచాయతీ కొనసాగుతున్నదని చెప్పారు. డబ్బులు డ్రా చేసే అధికారి లేక పోవడంతో ప్రజలకు తాగునీరు, పారిశుధ్య సమస్యలు తలెత్తున్నట్లు చెప్పారు. మంచి అధికారిని నియమించి గాడి తప్పిన పాలనకు స్వప్తి పలికేందుకు జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని షబ్బీర్ కోరారు. రెండు సంవత్సరాల నుండి పంచాయతీకి సరైన అధికారి నియమించిక పోవడం చాలా దారుణం అన్నారు. అధికారికి చెక్ పవర్ ఇవ్వక పోవడం వలన అభివృద్ధికి ఆటకం కలుగుతున్నదని తెలిపారు. అలాగే వేంపల్లె గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు కూడ ఇవ్వలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఒక సారి జిల్లా కలెక్టర్ వేంపల్లె గ్రామ పంచాయతీపై ఆలోచించాలని కోరారు. సరైన అధికారికి చెక్ పవర్ ఇవ్వక పోవడం వలన సమస్యలు తలెత్తుతున్నట్లు చెప్పారు.పారిశుధ్యం సిబ్బందికి గత 6నెలల నుండి జీతాలు ఇవ్వలేని పరిస్థితి వేంపల్లె పంచాయతీ ఉందంటే అది జిల్లా అధికారుల నిర్లక్ష్యమే అన్నారు.ఎక్కడ చూసిన అస్తవ్యస్తంగా పారిశుధ్య ఉందని చెప్పారు. పైపు లైను, మోటర్ లు కాలి పోతే నెలలు తరబడి మరమ్మతులకు నోచుకోక పోవడం చాలా దారుణం అన్నారు. పంచాయతీలో డబ్బులు పుష్పలంగా ఉన్నప్పటికి ఖర్చు చేసుకొనేందుకు వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎడాది పాటు చెక్ పవర్ ఉన్న పులివెందుల డిఎల్ డిఓ గా రమాదేవి ఉన్నప్పటికి ఒక సారి కూడ పంచాయతీ వైపు కన్నెత్తి చూడకుండా పోవడంతో పాటు అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. అలాగే డిడిఓ విజయలక్ష్మిని కూడ నియమించిన కూడ ఆమె కూడ పట్టించుకోలేదని అన్నారు. తాగునీటి వసతి కోసం బోర్లు అప్పుచేసి వేసిన వాటికి నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. మరమ్మతులు కోసం చిన్న చిన్న పనులు చేసిన కూడ పనులు చేసిన కాంట్రాక్టర్లుకు బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేసేందుకు నిధులు ఖర్చు చేసేందుకు చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, మండల కార్యదర్శి తక్కల షరీఫ్, మహబూబ్ షరీఫ్ పాల్గొన్నారు.

# స్టాఫ్ సెలక్షన్ కమిషన్ లో మెరిసిన పులివెందుల ఆణిముత్యం పేరుసోముల మన్విత

పులివెందుల : పులివెందులకు చెందిన పేరుసోమల మన్విత స్టాఫ్ సెలక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ 2026 పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలతో జీఎస్టీ ఉద్యోగానికి అర్హత సాధించారు. వివరాల్లోకి వెళితే పులివెందులలోని పెద్దకొండప్ప 2 కాలనీలో నివాసం ఉంటున్న పేరుసోముల గంగాధర్ రెడ్డి, అనసూయ దంపతులు వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు కాగా వీరి కుమార్తె మన్విత ఈ సంవత్సరం నిర్వహించిన ఎస్ ఎస్ సి సిజిఎల్ లో 342 మార్కులు సాధించి జిఎస్టి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగానికి అర్హత సాధించింది. ఈ విషయం తెలిసిన కాలనీవాసులు,బంధుమిత్రులు మన్వితకు అభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలియజేశారు. మన్వితతో పాటు ఆమె సోదరుడు ాదీఱ లో అసిస్టెంట్ మేనేజర్ గా,వదిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తుండగా కుటుంబంలో అందరూ ఉన్నత విద్యావంతులే కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మక్కా మసీదు ఆదాయంలో అవకతవకలు లేవు

**-ముస్లిం మైనార్టీల అమోదంతోనే ఉర్దూ కళాశాలకు స్థలం కేటాయింపు.**

**-నిజాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలి**

వేంపల్లె : వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మక్కా మర్కస్ మసీదుకు చెందిన ఆదాయంలో మసీదు కమిటీ సభ్యులు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని మక్కా మసీదు కమీటి ప్రెసిడెంట్ ఆసీఫ్, సెక్రటరి మహమ్మద్ గౌస్, జాయింట్ సెక్రటరీ రఫీలు పేర్కొన్నారు. గురువారం తహశీల్దారు మోహన్ కృష్ణను మసీదుకు చెందిన కమీటి సభ్యులు కలిసి మసీదుకు చెందిన స్థలం తాత్కాలిక మేనేజర్ పేరు మీద ఉందని కాబట్టి మసీదు పేరు మీదనే ఉండే విధంగా అడగల్ లో పెట్టాలని తహశీల్దారును కోరారు. మసీదు స్థలం కాని, భూములు గాని తాత్కాలిక మేనేజర్ పేరు మీదనే ఉంటుందని తహశీల్దారు కమిటీ సభ్యులకు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మసీదు పేరు పైనే ఉండే విధంగా చూస్తామని హమీ ఇచ్చారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ మసీదు రూంలకు చెందిన బాడుగల డబ్బులతో కొత్త మసీదు నిర్మాణానికి గత కమిటి ప్రారంభించడం జరిగిందని చెప్పారు. అయితే కొత్త మసీదు నిర్మాణం పనులు మధ్యలో నిలిచి పోయాయని తెలిపారు . దీంతో 2017 ఎడాదిలో గ్రామ పెద్దలు కొత్త కమీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొత్త కమిటి ఏర్పాటు చేసిన తర్వాత మధ్యలో ఆగి పోయిన మసిదు నిర్మాణ పనులను కొత్త కమీటి ప్రారభించడం జరిగిందని చెప్పారు. రేకుల షేడ్ లో ప్రార్థనలు చేసుకొనేందుకు ఇబ్బందికరంగా ఉండడంతో మసీదు పని వేగవంతంగా పూర్తి చేసేందుకు కమీటి సభ్యులు అందరూ కలిసి చేతి బదులు తీసుకొని 2018లో పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. 6 నెలల తర్వాత రూం లను నుండి వస్తున్న బాడుగలకు చెందిన డబ్బులను చేతి బదులు తీసుకున్న వారికి చెల్లించడం జరిగిందని చెప్పారు. మళ్లీ డబ్బులు జమ అయిన తర్వాత ఇమామ్ కోసం 2020 లో ఇంటిని రూ 26 లక్షలతో కొనుగొలు చేయడం జరిగిందని చెప్పారు. రోడ్డు వెడల్పులో భాగంగా 2023 మార్చి నెలలో మసీదుకు చెందిన రూంలు నెల మట్టం జరిగిందని చెప్పారు. నెల మట్టంకు ముందు రూం ల నుండి వచ్చిన బాడుగలు, ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులతో మసీదుకు చెందిన కొత్త రూంలు నిర్మాణం ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు బాడుగలు లేక పోవడంతో ఆదాయం లేవన్నారు. మసిదుకు ఖర్చు తప్పా ఆదాయం లేదన్నారు. ఉన్న డబ్బులతోనే మసీదులకు డబ్బులు, మదరాసా ఖర్చు, మసీదు ఖర్చు, ఉద్యోగుల జీతా బత్యాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కొత్త గా రూంలు నిర్మాణం చేపట్టేందుకు యూనిట్ కు రూ 1లక్ష 5 వేలతో పెద్ద మనుషుల సమక్షంలో కాంట్రాక్టర్ తో ఒప్పందం చేసుకోవడం జరిగిందని చెప్పారు. పనులు పూర్తి అయిన తర్వాత రూం లు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కు దాదాపు రూ 5 కోట్లు 50 లక్షలు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నుండి, మసీదు రూం లకు వచ్చిన బాడుగ డబ్బులు పోను దాదాపు రూ 1 కోటి 20 లక్షలు కాంట్రాక్టర్ కు బాకీ పడినట్లు చెప్పారు. కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించేందుకు కోసం పై రూంలకు వచ్చిన అడ్మిషన్లు, చేతి బదులు నుండి తీసుకున్న రూ 70 లక్షలు డబ్బులను కాంట్రాక్టర్ ఇవ్వడం జరిగిందని చెప్పారు. కొత్త రూంలు ప్రారభం అయినప్పటికీ నుంచి వస్తున్న బాడుగలను చేతి బదులు తీసుకున్న వారికి చెల్లించడంతో పాటు కాంట్రాక్టర్ కు కొద్ది మేరకు చెల్లించడం జరిగిందని చెప్పారు. రెండు సంవత్సరాలకు గాను వేంపల్లి గ్రామ పంచాయతీకి కూడ పన్నుల కోసం దాదాపు రూ 24 లక్షలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అయితే కొత్త రూంలు ప్రారభింభం అయ్యినప్పుడు నుంచి కొందరు మసీదు కమీటి పై ఆరోపణలు చేయడం ద్వారా బాడుగలు దాదాపు రూ 60 లక్షలు నిలబడి పోయాయని చెప్పారు. అరోపణలు వలన బాడుగలు నిలపడి పోయాయని చెప్పారు. కాబట్టి బాడుగలు వసూలు చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. వారి మెప్పు కోసం కొందరు చేస్తున్న అరోపణలతో మసీదు వ్యవస్థకే చెడ్డ పేరు తీసుకొని రావడం సబబు కాదన్నారు. ఒక ఎకరా స్థలం ఉర్దూ కళాశాలకు పోగా మిగిలిన 1.82 సెంట్లు తాత్కాలిక కమిటీ చైర్మన్ పేరు మీద అప్పటి తహసిల్దార్ రిజిస్టర్ చేపించారని చెప్పారు. తన స్థానంలో ఎవరున్నా వారి పేరు మీదికే అది వెళుతుందన్న చెప్పారు. తన పేరు మీద ఉన్న మసీదు భూమిని మక్కా మసీదు పేరు మీద ఉండటానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దారును కోరమని చెప్పారు .ఇప్పటి కమిటీ లో ఉన్న ఏ ఒక్కరికి దేవుడు సొమ్ము తినే దీన స్థితిలో లేరన్న కమిటీ పెద్దలు అన్నారు. దురుద్దేశంతో కొంతమంది కావాలని అవాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళు న్నారని చెప్పారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే మసీదు కమిటీ వద్దకు వచ్చి అడిగితే అన్ని రికార్డులను, ఖర్చులను చూపించడం జరుగుతుందని చెప్పారు. తాహసిల్దారును కలిసిన వారిలో ఎంహెచ్ పిఎస్ పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా, హుసేన్, బిఎస్ షేక్షావల్లి, ఖాదర్ భాష, అబుబకర్ తో పాటు పలువురు ఉన్నారు.

# శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యలపై తీవ్ర ఖండన

**- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్పై అనుచిత వ్యాఖ్యలు సహించము**

**- జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్**

వేంపల్లె : మంగళగిరిలో బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ నిర్వహించిన సభలో తెలంగాణకు చెందిన శ్రీనివాస్ యాదవ్ జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్పై చేసిన అనుచిత వ్యాఖ్యలను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్థం లేకుండా మాట్లాడటం, కులం పేరును ఉపయోగించడం సమంజసం కాదని ఆయన అన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత శ్రీనివాస్ యాదవ్కు లేదని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్ర కాలంలో ప్రజారాజ్యం పార్టీ తరఫున బీసీలకు 100కు పైగా స్థానాలు కేటాయించేందుకు ముఖ్య కారణం తమ అధినేత పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. ఎవరైనా పవన్ కళ్యాణ్పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని శ్రీనివాస్ యాదవ్కు దాసరి రవిశంకర్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ రెడ్డి, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు.

**-సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం.**

వేంపల్లె : వేంపల్లి పంచాయతీలోని తాళ్లపల్లి జడ్పీ హైస్కూల్ లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జడ్పీ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో భాగంగా సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం మాట్లాడుతూ ఇప్పుడు మనం సాధించగలం ఇప్పుడు మనం సాధించాలి, అనే విధానంతో మలేరియా నిర్మూలనే ధ్యేయంగా దోమల పుట్టకుండా దోమల కొట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. దోమలు పుట్టకుండా గుడ్లు లార్వా దర్శలోనే దోమలను నిర్మూలించే విధానాన్ని వివరించారు. ప్రజలు నుండి కాపాడుకునేందుకు దంతర్లు వంటి వాడాలని హెచ్చరించారు. జ్వరం వచ్చినప్పుడు రక్త పరీక్ష మరియు వరం నిర్ధారణ పరీక్ష చేయించి తగు చికిత్స చేసుకోవడం ముఖ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే.అంకయ్య, ఎం పి హెచ్ ఎస్ ( ఎం ) టి. లక్ష్మీదేవి, ఏఎన్ఎం టి. సౌజన్య, ఎంపీహెచ్ఎస్ ( ఎఫ్) పి. నాగ స్వర్ణమ్మ కె. సుజాత టి వి రవికుమార్, ప్రధాన ఉపాధ్యాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దొరికిన సొమ్ము సిఐ కు అప్పగింత

మైదుకూరు : పోగొట్టుకున్న నగదును సీసీ కెమెరాల సాయంతో గుర్తించి బాధితుడికి అందజేసి, సొమ్ము దొరికిన వ్యక్తి నిజాయితీగా పోలీసు స్టేషన్ లో అప్పగించిన వ్యక్తి ని సిఐ కే. రమణ రెడ్డి అభినందించారు. మైదుకూరు పట్టణంలో మానవత్వం మరియు నిజాయితీ వెల్లివిరిసిన ఘటన చోటుచేసుకుంది. బద్వేల్ రోడ్డులో పొరపాటున 20 వేల రూపాయల నగదును పోగొట్టుకున్న వ్యక్తికి, పోలీసులు మరియు ఒక సామాన్య పౌరుడి చొరవతో ఆ సొమ్ము తిరిగి చేరింది. పట్టణంలోని మదీనా మసీదు వీధి 4వ లైనుకు చెందిన అమీర్ (టామీ) అనే వ్యక్తికి బద్వేల్ రోడ్డులో 20 వేల రూపాయల నగదు లభించింది. ఆ నగదును తన వద్దే ఉంచుకోకుండా, వెంటనే మైదుకూరు పోలీసు స్టేషన్‌కు చేరుకుని ఇన్స్పెక్టర్ కే. రమణ రెడ్డి కి అప్పగించి తన నిజాయితీని చాటుకున్నారు. డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి ఎవరో గుర్తించే క్రమంలో పట్టణంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. కెమెరాల ద్వారా సదరు వ్యక్తిని గుర్తించి, పోలీసు స్టేషన్‌కు పిలిపించి అమీర్ చేతుల మీదుగా ఇన్స్పెక్టర్ ఆ నగదును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కే. రమణ రెడ్డి మాట్లాడుతూ డబ్బులు దొరికిన వెంటనే పోలీసులకు అప్పగించిన అమీర్ యొక్క ఉదార స్వభావాన్ని, నిజాయితీని ప్రత్యేకంగా అభినందించారు. నేరాల నియంత్రణలో మరియు ఇలాంటి సంఘటనల్లో బాధితులకు న్యాయం చేయడంలో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ తమ పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. తమ నగదు తిరిగి దక్కడంతో బాధితుడు అమీర్ కు మరియు పోలీసు యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బొల్లు రామ్మోహన్ కు కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ పురస్కారం.

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ రచయిత ఉపాధ్యాయులు పోరుమామిళ్ల వాసి బొల్లు రామ్మోహన్ కు కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం ను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తెలుగు భాష చైతన్య సమితి సర్వేజనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సంఘసంస్కర్త శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆచార్య పద్మశ్రీ కొలక నూరి ఇనాక్ వెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ జాతీయ తెలుగు పరిషత్ అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ బి జనార్దన్ రెడ్డి మాజీ ఐఏఎస్ పురాణం విజయదుర్గ ప్రముఖ దూరదర్శన్ యాంకర్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ప్రముఖ సినీ దర్శకులు చేతుల మీదుగా కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారమును అందజేశారు పురస్కారం లభించడంతో బొల్లు రామ్మోహన్ బ్రహ్మంగారిమఠం మండల బలిజ సంగంవారు అభినందించారు.

# పులివెందుల మున్సిపల్ రెగ్యులర్ కమిషనర్‌గా ముని కుమార్ నియామకం

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీకి ఇంచార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సి.ముని కుమార్ ను అదే స్థానంలో రెగ్యులర్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ఈ మేరకు అధికారిక జీవోను విడుదల చేసింది. ఇంచార్జి హోదాలో సమర్థవంతంగా పనిచేస్తున్న ముని కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఆయనను పూర్తిస్థాయి కమిషనర్‌గా కొనసాగించాలని నిర్ణయించింది.ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ప్రభుత్వం పేర్కొంది. గత కొంతకాలంగా పులివెందుల మున్సిపల్ వ్యవహారాలను ఇంచార్జ్ ముని కుమార్ పర్యవేక్షిస్తున్నారు. పట్టణ అభివృద్ధి పనులు, పాలనాపరమైన నిర్ణయాల్లో ఆయన చూపిన చొరవను దృష్టిలో ఉంచుకుని ఈ నియామకం జరిగినట్లు తెలుస్తోంది.రెగ్యులర్ కమిషనర్ నియామకంతో పులివెందుల మున్సిపాలిటీలో పాలన మరింత వేగవంతం కానుంది.స్థానిక మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది ముని కుమార్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రైతు బలం -- రైతు ఐక్యత

**–జాగ్రత్తగా అమ్మండి మంచి ధర పొందండి**

**–తొందరపాటు నిర్ణయాలు కాకుండా, ఆలోచించి చీని కాయలు అమ్మకం చేయండి.**

పులివెందుల : మంచి ధర ఉన్నప్పుడు చినీ కాయలు అమ్మడం అనేది రైతులకు లాభదాయకమైన నిర్ణయం.మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులను గమనించి, గరిష్ట ధర ఉన్నప్పుడు విక్రయించాలి. ప్రస్తుతం చీని తోటల్లో కాయలు దాదాపు పూర్తిగా అయిపోయి, సుమారు 10% కాయలు మాత్రమే మిగిలి ఉన్నట్లు సమాచారం. మార్కెట్‌లో సరుకు తగ్గిపోవడంతో చీని ధర రోజు రోజుకు పెరుగుతున్నది. ప్రస్తుతం ధర సుమారు ?42,000 వరకు నడుస్తోంది. రైతు సోదరులు తొందరపడి, మధ్యవర్తుల మాటలు నమ్మి, ఎలా పడితే అలా తక్కువ ధరలకు అమ్మి నష్టపోవద్దు. మార్కెట్ పరిస్థితులను గమనించి, సరైన సమయానికి, సరైన కొనుగోలుదారునికి అమ్మితే మంచి లాభాలు పొందే అవకాశం ఉంది. వ్యాపార వర్గాల అంచనాల ప్రకారం, ఈ సంవత్సరం చీని ధర అంచనాలకు మించి పలికే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అందువల్ల రైతులు కాయల నాణ్యతను కాపాడుతూ, జాగ్రత్తగా అమ్మకాలు జరపాలని కోరడమైనది. రైతులు ఒకరితో ఒకరు సమాచారం పంచుకొని, మార్కెట్ రేట్లుతెలుసుకుంటూ ముందుకు వెళితే ఇంకా మంచి ప్రయోజనంఉంటుంది.తొందరపాటు నిర్ణయాలు కాకుండా, ఆలోచించి అమ్మకం చేయండి.రైతు బలం -- రైతు ఐక్యత జాగ్రత్తగా అమ్మండి మంచి ధర చీనీ రైతులు పొందండి.

# చౌడేశ్వరి అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పూజలు

**–రాహుకాల దీపాలు, రాహుకాల పూజలు**

పులివెందుల : పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం అమ్మవారు విశేష పూల అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారి జన్మతిథి అయిన అమావాస్య సందర్భముగా ప్రత్యేకించి ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల దీపాలు, కూష్మాండ గుమ్మడి కాయ, కొబ్బరికాయ దీపాలు వెలిగించి రాహుకాల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ ఈరోజు అమావాస్య కావడంతో అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర వడిబయ్యము,కుంకుమార్చన,బోనాలు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు.ప్రత్యేకించి ఆది,మంగళ,శుక్రవారములు,పౌర్ణమి,అమావాస్య రోజున అమ్మవారికి 108 ప్రదక్షిణములు చేసి నమస్కరించిన యెడల కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అపారమైనటువంటి నమ్మకము.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ,భక్తదులందరూ పాల్గొన్నారు

# మున్సిపల్ కమిషనర్ కు అభినందనలు తెలిపిన తూగుట్ల రాఘవరెడ్డి

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ లో ఇంచార్జ్ కమిషనర్ గా ఉన్న మునికుమార్ రెగ్యులర్ కమిషనర్ గా నియమితులైన శుభ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి గజమాల దుశ్యాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ తో రాఘవరెడ్డి మాట్లాడుతూ తో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా వేసవిలో ఏ వార్డులో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, మున్సిపాలిటీలో శుభ్రత పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని పలు విషయాలను వారితో చర్చించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తన కార్యాలయానికి వచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కారం మార్గం చూపే విధంగా చర్యలు చేపడతానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప మాజీ జిల్లా కార్యదర్శి వీరభద్ర రెడ్డి, సీనియర్ నాయకుడు బాలాజీ, మైనారిటీ నాయకుడు ఇనయతుల్లా.లు అభినందనలు తెలిపారు.

# మహిళా రిజర్వేషన్లలో ఓబిసి మహిళలకు న్యాయం జరగాలి

**–ఏపీ పీసీసీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్**

రాయచోటి : కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు 33% రిజర్వేషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఏపీ పీసీసీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ) అన్నారు. ఈ రిజర్వేషన్లను 2029 వరకు కాకుండా, వెంటనే ప్రస్తుత లోక్‌సభ,రాష్ట్ర అసెంబ్లీల కాలంలోనే అమలు చేయాలని ఆయన కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.మహిళారిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజన మరియు జనాభా గణనతో ముడిపెట్ట డాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆయన చెప్పారు.దీనిని కేంద్ర ప్రభుత్వం “బ్యాక్‌డోర్” ద్వారా తెచ్చే ప్రయత్నంగా ఉందన్నారు.మహిళా రిజర్వేషన్‌లో ఇతర వెనుకబడిన తరగతుల ఓ బి సి మహిళలకు సబ్–కోటా (ఉప–రిజర్వేషన్) కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన బలంగా కోరారు.గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ హయాంలోనేతీసుకువచ్చినట్లు ఈ సందర్భంగా అల్లాబకష్ గుర్తు చేశారు.మొత్తంగా, కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్‌కు అనుకూలమే అయినా, అది “డీలిమిటేషన్” పేరుతో ఆలస్యం కాకూడదని మరియు ఓ బి సి మహిళలకు న్యాయం జరగాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాయచోటి తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఉబేదుల్లా, మాజీ జిల్లా మైనార్టీ సెక్రటరీ తాజుజుద్దీన్ లు పాల్గొన్నారు.

# రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందులే

**–ఆదమరిస్తే అంతే సంగతి**

వేముల : వేముల మండలం పరిధిలోని మబ్బు చింతలపల్లి గ్రామ శివార్ల రోడ్లపై వెళ్లాలంటేనే ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆదమరిస్తే పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆ గ్రామ ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ మబ్బు చింతల పల్లె నేటి సరఫరా అవుతున్న పైపులైన్లు లీకేజ్ కావడంతో రోడ్లపైకి నీరు కాలువల తరహా లో ప్రవహించడంతో రోడ్లు గుంతలు ఏర్పడ్డాయని, ఆ రోడ్డు మార్గాన్ని వెళ్తున్న వాహనదారులు పాదుచారులు, యు సి ఐ ఎల్ కంపెనీకి వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులైన పైప్ లైన్ లీకేజ్ సమస్యలను పరిష్కరించాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.

# వైయస్ జగన్ హయాంలో అభివృద్ధి కంటే అవినీతి అధికం

**–ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కిన ఘనత జగన్ రెడ్డిదే**

**–వైఎస్ జగన్‌పై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధ్వజం**

పులివెందుల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి కంటే అవినీతి అధికమని, ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కిన ఘనత జగన్ రెడ్డి అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం రాయలసీమ అభివృద్ధిపై జగన్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ?2019 ఎన్నికల సమయంలో కడప స్టీల్ ప్లాంట్ నిర్మిస్తేనే 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని జగన్ చెప్పారని కానీ ఆ హామీని నెరవేర్చకుండానే ప్రజలను ఓట్లు ఎలా అడిగారని రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఇది మాట తప్పడం,మడమ తిప్పడం కాదా అని నిలదీశారు.తన సొంత మేనమామ ప్రాతినిధ్యం వహించే కమలాపురం నియోజకవర్గానికి కూడా జగన్ అన్యాయం చేశారని విమర్శించారు. జి.ఎన్.ఎస్.ఎస్ కాల్వ పనుల పేరుతో వేల కోట్ల రూపాయల టెండర్లు పిలిచారని,కానీ పనులు మాత్రం జరగలేదని ఆరోపించారు.నీటి పారుదల ప్రాజెక్టుల పేరుతో జగన్ తన బంధువులైన రవీంద్రనాథ్ రెడ్డి వంటి వారితో కలిసి కమిషన్లు తీసుకున్నారని,అభివృద్ధిని విస్మరించారని రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు.సర్వరాయ సాగర్ ప్రాజెక్టు నిర్మించి దశాబ్ద కాలం దాటినా,ఒక్క ఇంచు కాల్వ కూడా తవ్వలేదని, దీనివల్ల కమలాపురం రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..?జగన్ హయాంలో జరిగిన అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువగా ఉందని, రాయలసీమ ప్రాంతానికి జగన్ చేసిన మేలు ఏమీ లేదని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వాహనాలు తనిఖీ- రికార్డ్స్ పరిశీలన

**–హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలి**

**–డి.ఎస్.పి మురళి నాయక్, ఎస్సై మధుసూదన్ రెడ్డి**

పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని బస్టాండ్ సర్కిల్ ప్రధాన రహదారిలో శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఎస్పి మురళి నాయక్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై నడిపిస్తే వాహనాలను సీజ్ చేస్తామని, వాహనదారులు వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలని, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చునని, వాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన.

వేంపల్లె : అగ్నిమాపక శాఖ వారోత్సవాల సందర్భంగా నాలుగు వ రోజు స్థానిక శ్రీ చైతన్య హై స్కూల్‌లో అగ్నిమాపక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తికరంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ప్రాథమిక రక్షణ చర్యలు ఎలా చేపట్టాలి , అగ్నిప్రమాదం లో గాయపడిన వారికీ తక్షణమే ఏవిధమైన సహాయం అందించాలి మొదలగు అనే అంశాలపై అగ్నిమాపక సిబ్బంది సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే అగ్నిమాపక పరికరాల మంటలుద్వారా ఆర్పే విధానం , గ్యాస్ లీకేజీ సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ఎమర్జెన్సీ సమయంలో పాటించాల్సిన నియమాలను అగ్నిమాపక సిబ్బంది చాలా చక్కగా ప్రదర్శన రూపంలో వివరించారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు.

**–సిఐ టి. నరసింహులు**

వేంపల్లె : వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని సిఐ టి. నరసింహులు హెచ్చరించారు. శుక్రవారం గండి గండి రోడ్డులోని మల్లేశ్వర దేవస్థానం క్రాస్ వద్ద,తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు మరియు అక్రమ రవాణాపై వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలునడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కిరణ్, డ్రైవర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్ లోకి ఆటోలు రాకుండ చర్యలు చేపట్టండి.

వేంపల్లె : వేంపల్లెలోని ఆర్టీసీ బస్టాండ్ లోకి ఆటోలు రావడంతో బస్సులకు ఇబ్బందికరంగా మారుతున్నదని కాబట్టి బస్టాండ్ లోకి ఆటోలు రాకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ కంట్రోలర్ పెద్దిరెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు కోరారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ లో సిఐ నర్సింహులులకు ఆర్టీసీ కంట్రోలర్ పెద్దిరెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు కలిసి వినతి పత్రం అందజేశారు. బస్సులు వచ్చినప్పుడు ఒక్కసారిగా ఆటోలు కూడ వరుసగా బస్టాండ్ లోకి వస్తుడడంతో చిన్న చిన్న ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని కాబట్టి ఆటోలు లోపలికి రాకుండా ప్రయాణికులు బస్టాండ్ బయటికి వచ్చిన తర్వాత ఎక్కించుకోవాలని కోరారు. బస్టాండ్ లోపల ఆటోలు అడ్డంగా ఉండి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన బస్సులు కొద్ది సేపు కదలలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. బస్టాండ్ లోపలికి వచ్చే ఆటోలకు జరిమానాలు విధించాలని కోరారు. ఆటోలు బస్టాండ్ లోకి రాకుండా చర్యలు తీసుకొంటామని ఆర్టీసీ సిబ్బందికి సిఐ నర్సింహులు హామీ ఇచ్చారు.

# జిల్లా ఖజానా ఆదాయం పెంపే లక్ష్యం!

-అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి!!.

-జీఎస్టీ వసూళ్లపై ప్రత్యేక దృష్టి

-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అన్నమయ్య : జిల్లాలో ఖజానాకు ఆదాయం పెంపు కోసం ఆదాయార్జన శాఖలన్ని సమన్వయంతో పని చేసి లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆదాయం పెంపు కోసం సంబంధిత శాఖలన్నీ పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. జిల్లాలో పన్నుల వసూళ్లలో పారదర్శకత, సమర్థత పెంపుతో పాటు ఆదాయ వృద్ధి సాధించడం లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్, పంచాయతీరాజ్ పనుల్లో జీఎస్టీ వసూళ్లు తప్పనిసరిగా జరిగేలా చూడాలని, బిల్లులు ప్రాసెస్ చేసే సమయంలో జీఎస్టీ యాక్టివ్ స్థితిని పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో జరిగే పనులకు ఉపయోగించే ఇంధనాన్ని రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్రమ మద్యం రవాణాపై కట్టుదిట్టమైన నిఘా.. ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ.. చీప్ లిక్కర్, సారాను పూర్తిగా అరికట్టాలన్నారు. మద్యం దుకాణాలలో, బార్లలో సీసీటీవీల పనితీరును పర్యవేక్షించి అవకతవకలు జరగకుండా చూడాలని చెప్పారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు నుంచి అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని, దీనిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. మద్యం లైసెన్సు కలిగిన షాపుల వారీగా సమావేశం నిర్వహించి. అలాగే సారా వృత్తిలో ఉన్న వారు సారా తయారు చేయకుండా అవగాహన కల్పించి.. డిఆర్డిఏ శాఖను సమన్వయం చేసుకొని పీఎం అభయ్ యోజన ద్వారా రుణాలు ఇప్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జీఎస్టీ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమాలు

మండల అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీలకు జీఎస్టీ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించి, అందరూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 'రెవెన్యూ వింగ్'తో ప్రత్యేక మానిటరింగ్ డిఆర్ఓ ఆధ్వర్యంలో "రెవెన్యూ వింగ్" ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసి, రోజువారీ పురోగతిని సమీక్షించాలని సూచించారు. ప్రతి వారం బిల్లుల వివరాలను సేకరించి కమర్షియల్ టాక్స్ శాఖతో మరియు ఇతర శాఖల మధ్య సమన్వయం పెంపొందించాలని సూచించారు. మైన్స్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రవాణా, అటవీ తదితర శాఖలు తమ లావాదేవీలను క్రమబద్ధంగా నమోదు చేసి పన్నుల వసూళ్లను పెంచాలని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రెవెన్యూ వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

-మాజీ కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి



పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో సురక్ష కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని బ్రాహ్మణపల్లె ప్రజలు పులివెందుల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్నటువంటి గవర్నమెంట్ స్కూల్ నందు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా తలనొప్పి మరియు కంటిచూపు విషయమై ఉచిత క్యాంపు సురక్ష కంటి ఆసుపత్రి వారు క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున నియోజకవర్గ బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు. ఆరోగ్యశ్రీ కార్డు తీసుకుని రావాలని తెలిపారు.

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-దేశభాషలందు తెలుగు లెస్స

– ఇండియా నుండి ప్రాతినిధ్యం వహించిన డాక్టర్ కోలా ప్రసాద్

పులివెందుల : థాయిలాండ్ దేశంలోని బ్యాంకాక్‌లో ఉన్న ఐఖ్య రాజ్య సమితి భవనం, యునైటెడ్ నేషన్ సెంటర్(యు ఎన్ సి సి) లో జరిగిన అంతర్జాతీయ ఐఖ్య రాజ్య సమితి సదస్సుకు భారతదేశం నుండి దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగాసదస్సులో ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాలు, దేశ ఆర్థికాభివృద్ధి, విద్య, వైద్యం, నిరుద్యోగిత, మత సామరస్యం, ప్రభుత్వ పాలసీల విధానాల గురించి ఆయన మాట్లాడారు.ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను అనుసరించి, అన్ని దేశాలు శాంతిని కలిగి ఉండాలని, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ యుద్ధాల వల్ల కలిగిన నిత్యావసర వస్తువుల కొరత, ధరల పెంపు, గ్యాస్ నిలుపుదల, ఇతర నష్టాల గురించి సదస్సులో ప్రసంగించారు.ఈ ఐఖ్య రాజ్య సమితిఅంతర్జాతీయ సదస్సుకు దాదాపు ఈ సమావేశాలకు దాదాపుగా 110 దేశాల నుండి ప్రభుత్వ రాయబారులు, మంత్రులు, అంబాసోడర్ లు, కాన్సులేట్ జనరల్స్, ప్రపంచ దేశాల సామాజిక సంస్థల ప్రతినిధులు, ఎన్నికల వ్యూహకర్తలు ఈ సమావేశాలలో పాలు పంచుకోవడం జరిగిందన్నారు. ప్రపంచ ప్రజలుశాంతియుతంగా ఉండాలని, దేశ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ, తనకు సదస్సులో పాల్గొనే అలాంటి అద్భుతమైన అవకాశం దొరకడం తన దేశం ఇచ్చిన సువర్ణ అవకాశం అని ఆయన తెలిపారు , తాను పుట్టిన నేలకు, భారత మాతకు ,శిరస్సు వంచి పాదాభివందనం చేసి, ఐక్య రాజ్య సమితి భవనంలో రెప రెప లాడే మన దేశ జాతీయ జెండాను ఆవిష్కరించి ,తన ప్రసంగాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రసంగంలో తన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు.జై జవాన్– జై కిసాన్ ,జై హింద్ అని తన ఉపన్యాసాన్ని ఆయన ముగించినట్లు తెలిపారు.

# అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

-ఆదిత్య బిర్లా గార్మెంట్స్ సిబ్బందికి సెక్యూరిటీ కీ ప్రమాదముల పట్ల అవగాహన

పులివెందుల : ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారులు పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణ శివారులోని ఆదిత్య బిర్లా గార్మెంట్స్ యందు పనిచేస్తున్న సిబ్బందికి సెక్యూరిటీ సిబ్బందికి మహిళలకు అగ్ని ప్రమాదముల పట్ల అవగాహన కల్పించడం అయినది .పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అక్కడ నుండి సురక్షితంగా ఎలా బయటపడాలో డెమో ద్వారా వివరించడం అయినది. అలాగే గ్యాస్ ఫైర్స్ , ఎలక్ట్రికల్ ఫైర్స్ గురించి వివరించడమైనది .అలాగే పొగ నిండి ఉన్న గదిలో నుండి బయటికి సురక్షితంగా ఎలా రావాలో డెమో ద్వారా చూపించడం అయినది .ఫైర్ ఎక్టింగ్ విషర్ గురించి వివరించి అవి ఏ ఏ సందర్భంలో వాడాలో వివరించి ఒక చిన్న ట్రేలో బట్ట ముక్కలు పెట్టి నిప్పు అంటించి ఫైర్ ఎక్టింగ్ విసర్ ను ఉపయోగించి అక్కడ ఉన్న మహిళల చేత డెమో ద్వారా చూపించడమైనది .ఈ కార్యక్రమంలో కడప జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి యు. శరత్ బాబు మరియు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి సునీల్ కుమార్ గారు ఇతర అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందుల ఆశ్రమంలో అన్నదానం



పులివెందుల : పులివెందుల పట్టణంలోని కచేరి రోడ్డులో ఉన్న వీరనారాయణ స్వామి అందుల ఆశ్రమంలో ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైకాపా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి హాజరై అందులకు అన్నాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతిరెడ్డి సూర్య ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఆయన ప్రజలకు ఎన్నో సేవలను చేయడం జరిగిందన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదోకార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, శ్రీరాములు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్ర విశేష పూజలు



సింహాద్రిపురం : సింహాద్రిపురం ఏడు బిళ్ళల బాయి సమీ సమీపం శ్రీ ప్రసన్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయం లో శనివారం స్వాతి నక్షత్రం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులచే తొలుత స్వామివారికి పంచామృత అభిషేక ప్రత్యేక పూజలు నిర్వ హించారు వేద పండితులు సుబ్రమణ్య శర్మ, సాయికృష్ణ శర్మ, నాగరాజు శర్మ, సాయి హర్ష వర్ధన్ శర్మ, పవన్ కుమార్ ల ఆధ్వర్యం లో గణపతి పూజ పుణ్యాహవచ్నం, కలశ పూజ శ్రీ లక్ష్మీనరసింహ కలదపూజ మహా సప్న కలశ పూజ, గణపతి హోమం, పూర్ణాహుతితో పరి సమాప్తం అయింది. ఈహోమం కార్యక్రమం లో వీర రాఘవరెడ్డి దంపతులు, పరమేశ్వర రెడ్డి దంపతులు, ఓబులరెడ్డి దంపతులు, సుబ్బారెడ్డి దంతులు, ఆలయ కమిటీ ప్రసిడెంట్ వేణుగోపాలరెడ్డి, ఆలయ ధర్మ కర్త సూర్యనారాయణరెడ్డి,సభ్యులు పురుషోత్తమరెడ్డి, జయరామిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, రాజకళ అర్చకులు కామాక్షి మరియు సోమశేఖర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు.

# అంజన్నకు విశేష పూజలు

సింహాద్రిపురం : సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# బడి పిలుస్తోంది కార్యక్రమం పై విద్యార్థుల ర్యాలీ

సింహాద్రిపురం : ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రయోజనాలను వివరిస్తూ విద్యార్థులచే అవగాహన కార్యక్రమాలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర ఆధ్వర్యంలో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చేర్పించాలని, ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థికి కలిగే ప్రభుత్వ ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయప్రకాశ్ రెడ్డి, సూర్యచంద్రారెడ్డి, పద్మనాభ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి రామాంజనేయులు, పవన్ కుమార్, భగీరథమ్మ మరియు శైల శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలతో ప్రయాణికుల మన్ననలు పొందండి

**-ఆర్టీసీ ఉన్నతాధికారులు**

పులివెందుల : ప్రయాణికులకు సమయపాలనతో మెరుగైన సేవలు అందించి ప్రయాణికుల మన్ననలు పొందే విధంగా ఆర్టీసీ సిబ్బంది పనిచేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. శనివారం పులివెందులలోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో కడప జోన్ ఈడీ ఎస్టిపి రాఘవ కుమార్,కడప రీజినల్ మేనేజర్ గోపాల్ రెడ్డి పులివెందల డిపోను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందిస్తూ డిపోలో ఎక్కువగా ఫెయిల్యూర్స్ ఉన్నాయని సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణికులకు మంచి సౌకర్యవంతమైన సమయపాలన పాటిస్తూ సురక్షితంగా వారి గమ్యస్థానాలను చేర్చేలా బస్సులు తయారు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిఎం ప్రేమకుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జంక్ ఫుడ్ తీసుకోవడం వలన చిన్నపిల్లల్లో జీర్ణ సమస్యలు

లక్కిరెడ్డిపల్లి : చిన్నపిల్లలు జంక్ ఫుడ్ తీసుకోవడం వలన జీర్ణ సమస్యలు వస్తాయని దీంతో గర్భిణీలు ఎదుగుదల ఉండదని అంగన్వాడీ సూపర్వైజర్ మస్తానమ్మ పేర్కొన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం దప్పేపల్లి గ్రామంలో చిన్నపిల్లలకు బాలింతలకు గర్భవతులకు ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశం మాట్లాడుతూ గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆకుకూరలు పాలు పండ్లు గుడ్లు వల్ల పిండాభివృద్ధి చెందుతుందని ఆమె తెలియజేశారు. అంతేకాకుండా సి విటమిన్ జామ ముసిరి నిమ్మ ఆరంజ్ పళ్ళు తీసుకుంటే వంద రోజుల్లో మంచి ఫలితాలు కనిపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ పెరట్లో ప్రకృతి ఎరువులతో కూరగాయలు పండించుకొని ఉపయోగించాలన్నారు. అంతే కాకుండా ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ పెరటి కూరగాయలు పెంపకం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యవంతమైన సమాజం



లక్కిరెడ్డిపల్లి : పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యవంతమైన సమాజం అవుతుందని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫినాయక్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మూడు రోడ్ల కూడలిలోర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రాంతము రాష్ట్రము దేశము బాగుపడుతుందని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చిందని తడి పొడి చెత్తను వేరు వేరు చేసి గ్రామ సంపద కోసం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిందని ప్రతి ఒక్కరూ చెత్తను ఎక్కడబడితే అక్కడ పారేయకూడదు అన్నారు. ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దడమే ప్రతి ఒక్కరి లక్ష్యమని ఆయన అన్నారు. అనంతరం అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి మండల తెలుగు యువత నాయకుడు పకీరయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్లపై బిజెపికి చిత్తశుద్ధి లేదు.

**-టిడిపి వైకాపాలు రాష్ట్ర ద్రోహపు పార్టీలు.**

**-వైకాపా టీడీపీలది విచిత్రబంధం.**

**-ఢిల్లీలో దోస్తీ - గల్లీలో కుస్తీ.**

**-చంద్రబాబు జగన్ లది లాలూచీ కుస్తీ.**

వేంపల్లె : చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంపై బీజేపీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆత్మశుద్ధి లేని ఆచారమదియేల, బాండ శుద్ధి లేని పాకమేల, చిత్తశుద్ధి లేని శివ పూజ లేలయా,విశ్వదాభిరామ వినురవేమ అన్న వేమన పద్యం బిజెపిని చూస్తే గుర్తుకొస్తోందని తులసి రెడ్డి అన్నారు. మహిళా రిజర్వేషన్ల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే డీ లిమిటేషన్ బిల్లుతో కలపకుండా మహిళా బిల్లును విడిగా పెట్టి ఉండేదన్నారు. డిలిమిటేషన్ బిల్లుతో కలిపి పెట్టడం వల్లనే మహిళా బిల్లుకు పార్లమెంటులో ఆమోదం లభించలేదు. నిజంగా బిజెపికి మహిళా రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఆ ఒక్క బిల్లును విడిగా పెడితే ఈ రోజే పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మహిళా సాధికారతకు ప్రాముఖ్యత ఇస్తోంది. సరోజినీ నాయుడు,అనీ బిసెంట్, ఇందిరాగాంధీ,సోనియాగాంధీ లాంటి మహిళలు భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు అయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీమతి ప్రతిభాపాటిల్ భారత రాష్ట్రపతిగా, ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా, శ్రీమతి మీరా కుమార్ లోక్సభ స్పీకర్ అయ్యారు అన్నారు.కాంగ్రెస్ తరపున అనేకమంది మహిళలు గవర్నర్లుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, రాష్ట్ర మంత్రులుగా వివిధ ప్రభుత్వ హోదాలలో సేవలు అందించి సమర్థవంతంగా పనిచేశారన్నారు. 1993 లోనే 33 సంవత్సరాల క్రితమే స్థానిక ప్రభుత్వాలైన గ్రామపంచాయతీలు, మండల పరిషత్తులు,జిల్లా పరిషత్తులు,పురపాలక సంఘాలు,కార్పొరేషన్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. నాణానికి బొమ్మ బొరుసు లాగా బిజెపికి రాష్ట్రంలో చంద్రబాబు జగన్ రెండు రెండు ముఖాల వంటి వారున్నారు. చంద్రబాబుది జగన్ ది విచిత్రబంధం అని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ ఇది వారి ఆట అన్నారు. టిడిపి వైకాపాలది లాలూచీ కుస్తీ అన్నారు. ఓటింగ్ సమయానికి కూడా బిల్లులో అన్ని రాష్ట్రాలకు 50 సీట్లు పెంపు అంశాన్ని చేర్చలేదన్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా సీట్ల పెంపు ఉంటుందని బిల్లులో చేర్చడం జరిగింది. దీనివలన కుటుంబ నియంత్రణ సమర్థవంతంగా నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాలలో లోక్సభ సీట్లు సంఖ్య తగ్గుతుంది. దీనివలన ఆంధ్రప్రదేశ్లో మూడు లోక్సభ సీట్లు,తెలంగాణలో ఒకటి,తమిళనాడులో ఎనిమిది, కేరళలో ఏడు తగ్గుతాయి. టిడిపి, జనసేన, వైకాపా బిల్లుకు అనుకూలంగా ఓటు వేయడం రాష్ట్రానికి,దక్షిణాది రాష్ట్రాలకు ద్రోహం చేయడమే అవుతుందని తులసి రెడ్డి అన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది

లక్కిరెడ్డిపల్లి : ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేష్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో ఏపీ మోడల్ స్కూల్ అన్నమయ్య జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు శనివారం మెడల్ తో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ బాబు ఎంపీసీ 1000/937 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. బైపీసీలో షేక్ భాను 1000/9 18 మార్కులు సాధించారు. 8 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 400 పైగా పది మంది విద్యార్థులు మార్కులు సాధించి పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చారని ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ అధ్యాపకులు రాజశేఖర్ నాగయ్య షర్ఫుద్దీన్ శ్రీనివాసులు జమ్రుద్వేగం వాసవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవామృతంతో విత్తనాలను శుద్ధి చేస్తే మొలకల శాతం పెరుగుతుంది



లక్కిరెడ్డిపల్లి : జీవామృతంతో విత్తనాలను శుద్ధి చేసి సాగు చేస్తే మొలక శాతం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఐ యశోదమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులచే ప్రకృతి వ్యవసాయం ఎరువులు తయారు చేయడం కషాయాలు ఎలా తయారు చేయాలి ప్రకృతి ఎరువుల వల్ల పంటకు లాభ దాయకం ఈ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన పైలటైజేషన్ విధానం మొక్కలకు ప్రారంభ దశలోనే పోషకాలు అందడం విత్తనాలు వ్యాధుల నుండి రక్షణ పొందడం జరుగుతుందన్నారు. ఈ కషాయాల వల్ల పంటకు ఎంతో లాభదాయకమన్నారు. ఘనజీవామృతం ధ్రువ జీవామృతం తయారుచేసుకునే విధానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఘనజీవామృతం నేలలో సూక్ష్మజీవులను పెంచే నేల సారాన్ని మెరుగుపరుస్తూ ధ్రువ జీవామృతం పంటలకు చీడపీడల నివారణకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కషాయాల వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి పంటలు మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జెండర్ ఇంటర్నల్ సురేష్ ప్రకృతి వ్యవసాయ అధికారులు సరస్వతి ఎన్ఏటి రమణ తదితరులు పాల్గొన్నారు.

# బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టిన అడవికంపల్లె ఉపాధ్యాయులు

రాయచోట: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, డ్రాపౌట్లను తగ్గించడానికి, ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ 'బడి పిలుస్తోంది' కార్యక్రమాన్ని చేపట్టిన విషయం అందరూ తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం అడవికమ్మపల్లి మోడల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పురవీధులలో తిరిగి బడి ఈడు పిల్లల్ని, ప్రవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను చేర్పించుకోవడం జరిగింది. ఈసందర్భంగాఉపాధ్యాయులు మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను మన ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు ఈనెల 17వ తేదీ నుండి 23 వరకు నిర్వహించబడతాయని, తల్లిదండ్రులు స్థానికులకు తెలియజేసారు. సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్చిన విద్యార్థులకు లభించే రాయితీలను,సౌకర్యాలను, ప్రయోజనాలనుతల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ ఉపాధ్యాయుడు, ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం పాఠశాల ఉపాధ్యాయులు తమ పరిధిలోని బడి ఈడు పిల్లల తల్లిదండ్రులను కలిసి, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అవగాహన కల్పిస్తారని చెప్పారు. అలాగే పాఠశాలలు ప్రవేశాల పెంపుకు కృషి చేస్తారన్నారు. ప్రాథమిక పాఠశాలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను ఉన్నత పాఠశాలలో తప్పక చేర్పించేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన అందరిని కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు అశోక్, నాగరాజు, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అగ్నిమాపక అధికారి.

వేంపల్లె : అజాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 5వ రోజు అయిన శనివారం కడప జిల్లా అగ్నిమాపక అధికారి శరత్ బాబు వేంపల్లికు వచ్చారు. ఈ సందర్భంగా శరత్ బాబు వేంపల్లె అగ్నిమాపక అధికారి శివరాంరెడ్డి, వారి సిబ్బందితో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిశారు. కడప జిల్లాలో కడప,ప్రొద్దుటూరు, బద్వేలు, పోరుమామిళ్ల,మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందుల, వేంపల్లి,కమలాపురం కేంద్రాలలో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయని, రాజంపేట అగ్ని మాపక కేంద్రం కూడా తమ పరిధిలోకి వస్తుందని, త్వరలో ముద్దనూరులో నూతన అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభిస్తామని శరత్ బాబు తులసి రెడ్డికి వివరించారు. గతంలో గుడిసెలు,వాములు అగ్నికి ఆహుతి కావడం ఎక్కువగా ఉండేదని ఇటీవల కాలంలో అవి తగ్గిపోయాయని, అరటి,మామిడి తదితర తోటలు అగ్నికి ఆహుతి కావడం, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడం,, నీటిలో మునిగిపోవడం ఇటువంటి సంఘటనలు ఎక్కువయ్యాయని శరత్ బాబు అన్నారు. జిల్లాలో అగ్నిమాపక కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ప్రత్యేకించి వేంపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి శివరాం రెడ్డి, వారి సిబ్బంది సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారని,మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. అగ్నిమాపక కేంద్ర శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారం కోసం తన శాయశక్తుల సహాయం అందిస్తానని తులసి రెడ్డి వారితో అన్నారు. అగ్ని అదుపులో ఉంటే వరం,అదుపు తప్పితే శాపం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నీరు జీవం- ప్రతిబొట్టు అమూల్యం.

వేంపల్లె : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారముగా స్వచ్ఛ్ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జల హారతి- జల సంరక్షణ మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడ మైనదని ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్. ఈ. సుధాకర్ తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసినఎంపీడీవో కుళ్లాయమ్మ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నీటి కొరత ప్రధాన సమస్యగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి విలువను గ్రహించి, దానిని సమర్థవంతంగా వినియోగించుట అత్యవసరమని, ఈ విషయం పట్ల అవగాహన కలిగి, మిగిలిన వారికి అవగాహన కలిగించాలని తెలియజేశారు .గౌరవ అతిధిగా విచ్చేసిన ఈ ఓ ఏ.నాగభూషం రెడ్డి మాట్లాడుతూ సమాజంలో నీటి ప్రాముఖ్యతను తెలియజేయుటకు జల సంరక్షణ పై అవగాహన పెంపొందించుట లక్ష్యముగా జల హారతి కార్యక్రమం ఏర్పాటు చేసి, సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని, విభిన్న ఉదాహరణల ద్వారా వివరించారు. ఎస్ ఏ -ఎస్ ఏ కోఆర్డినేటర్ డాక్టర్. ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా ఎదురయ్యే ప్రధాన సమస్యలలో ముఖ్యమైనది నీరు. కావున నీటిపై అవగాహన కలిగి మనము, మనతో పాటు భావితరాలను జాగృతం చేయవలసిన బాధ్యత మన అందరి మీద ఉన్నదని తెలియజేశారు. అధ్యాపక బృందం, పంచాయతీ సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు .జాతీయ గీతంతో కార్యక్రమం ముగించబడినది.

# శ్రీ శక్తి అమ్మ స్వామి ఆశీర్వాదాలు పొందిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నమయ్య : తమిళనాడులోని వేలూరులో ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణి గోల్డెన్ టెంపుల్ సృష్టికర్త శ్రీ శక్తి అమ్మ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా శ్రీ శక్తి అమ్మ స్వామి వారిని మర్యాదపూర్వకంగా కలిసి, వారి చేతుల మీదుగా ఆశీర్వాదాలు స్వీకరించారు. మంత్రి గారిని స్వామి వారు ఆప్యాయంగా ఆశీర్వదించి, ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ భేటీ ఆధ్యాత్మికంగా ఎంతో స్ఫూర్తిదాయకమైందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం సేవ చేసే దిశగా మరింత కట్టుబడి ముందుకు సాగుతానని ఈ సందర్భంగా తెలిపారు.

# నీటి సంరక్షణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలి

-తక్కువ వ్యయంతో అధిక ఫలితాలు వచ్చేలా పనులు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

-అన్నమయ్య జలధారకు విశేష ఆదరణ... జలధార మోడల్‌పై అధ్యయనానికి పొరుగు జిల్లాల అధికారులు

అన్నమయ్య : అన్నమయ్య జిల్లాలో జలధార ప్రాజెక్టు కింద చేపట్టిన నీటి సంరక్షణ చర్యలు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్న నేపథ్యంలో... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి సూచనల మేరకు 27 జిల్లాల నుంచి ఇరిగేషన్ ఇంజనీరింగ్ మరియు డ్వామా శాఖల అధికారులు జలధార ప్రాజెక్ట్ అధ్యయనం కోసం శుక్ర, శనివారాల్లో జిల్లాను సందర్శించారు. ఈ ప్రాజెక్టు ద్వారా అమలు చేసిన పనులు, తక్కువ వ్యయంతో ఎక్కువ ఫలితాలు సాధించే విధానంపై అవగాహన కలిగించుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. ఈ సందర్భంగా అధికారులు జిల్లాలోని పలు మండలాలు, గ్రామాలలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి, జలధార ప్రాజెక్టు ద్వారా చేపట్టిన పనులు, వాటి అమలు విధానం, సాధించిన ఫలితాలను పరిశీలించారు. భూగర్భ జలాల పెరుగుదల, చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యాల పెంపు వంటి అంశాలు వారికి విశేషంగా ఆకట్టుకున్నాయి. శనివారం సాయంత్రం రాయచోటి ఆర్డీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉప పరివాహక ప్రాంతాల గుర్తింపు, కాస్కేడ్ విధానంలో చెరువుల అనుసంధానం, ఎండిపోయిన చెరువుల పునరుద్ధరణ, ఉపాధి హామీ పథకం ద్వారా విస్తృతంగా పనుల అమలు, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే చర్యలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. జలధార ప్రాజెక్టు అమలులో అనుసరించిన ప్రణాళిక, సమన్వయం, ఫలితాలపై అధికారులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇస్తూ స్పష్టత కల్పించారు. ఈ మోడల్‌ను ఇతర జిల్లాల్లో కూడా అమలు చేసే అవకాశాలపై అధికారులు ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఇరిగేషన్ మరియు డ్వామా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జలధారతో నీటి భద్రత... స్వచ్ఛ ఆంధ్రతో శుభ్రత

-ప్రతి చెరువు ఆస్తి... ప్రతి పౌరుడు సంరక్షకుడు కావాలి

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

-నీటి వనరుల పరిరక్షణే భవిష్యత్తు తరాలకు బాట

-స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర తో పారిశుద్ధ్యరహితంగా మదనపల్లి రూపొందాలి

-శాసనసభ్యులు షాజహాన్ భాష

-మదనపల్లిలో స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహణ

అన్నమయ్య : మదనపల్లి పట్టణంలోని గొల్లపల్లిరోడ్ కోమటివాని చెరువు ఆర్చ్ వద్ద శనివారం ఉదయం "స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. "నీటి సంరక్షణే సుస్థిర ఆంధ్రకు మార్గం"అనే ఈ నెల థీమ్‌తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, స్థానిక శాసనసభ్యులు షాజహాన్ భాషతో పాటు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మున్సిపల్ మరియు వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో అమలు చేస్తున్న "జలధార" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా "జలధార -- జలహారతి" పేరుతో అమలు చేయాలని నిర్ణయించడం గర్వకారణమన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించగలిగిన ఈ కార్యక్రమం ద్వారా గత ఆరు నెలల్లోనే సుమారు 38 టీఎంసీల నీటిని భూగర్భంలో నిల్వ చేయగలిగామని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో గత సంవత్సరంతో పోలిస్తే 11 టీఎంసీల నీరు అదనంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. జిల్లాలో నీటి కొరత ప్రధాన సమస్యగా ఉండేదని, ఇప్పుడు ఏప్రిల్ నెలలో కూడా నీరు లభ్యమవుతుండటంతో వ్యవసాయం, ఉద్యాన పంటలు విస్తృతంగా సాగుతున్నాయని తెలిపారు. నీరు ఉంటే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని 3789 చెరువులను శుభ్రపరచి, వాటిని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. చెరువులను పరిశుభ్రంగా ఉంచితే అవి ఆస్తులుగా మారుతాయని, "సిటీ ఆఫ్ లేక్స్"గా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ నీటి వనరులను కాపాడే సంకల్పంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు ఉద్యమంగా తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. జలధార -- జలహారతి ద్వారా నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కోమటివాని చెరువు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి, ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మదనపల్లి అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రోడ్ల అభివృద్ధి, కాలువలు, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పొడి చెత్త, తడి చెత్త, హానికర వ్యర్థాలపై అవగాహన కల్పించే స్టిక్కర్లను కలెక్టర్, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ మరియు వార్డు సచివాలయ సిబ్బంది, మెప్మా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో ఇంటర్ ఫలితాల దిగజారుడు - విద్యా వ్యవస్థలో లోపాలు బహిర్గతం

-పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

అన్నమయ్య : అన్నమయ్య జిల్లాలో తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విద్యా వ్యవస్థలో ఉన్న తీవ్రమైన లోపాలను స్పష్టంగా బయటపెడుతున్నాయని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న ఆరోపించారు. శనివారం రాయచోటి పట్టణంలోని డైట్ పాఠశాలలో మాట్లాడుతూ, మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం కేవలం 62%కే పరిమితమవ్వగా, రెండో సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత 67%తోనే నిలిచిపోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా 26వ స్థానానికి పడిపోవడం విద్యా ప్రమాణాల క్షీణతకు సంకేతమని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని ఆయన అన్నారు. గుర్రంకొండ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత 7%, రైల్వే కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 9%, రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 13% మాత్రమే నమోదవ్వడం పరిస్థితి తీవ్రతను చూపుతుందని పేర్కొన్నారు. రెండో సంవత్సరం ఫలితాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగిందని, గుర్రంకొండలో 6%, పీలేరు 33%, కలికిరి 35% మాత్రమే విద్యార్థుల ఉత్తీర్ణత నమోదవ్వడం విద్యా వ్యవస్థలో సంక్షోభాన్ని వెల్లడిస్తోందన్నారు. ఈ పరిస్థితికి విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమని ఆయన విమర్శించారు. డివిఈఓ రవి, ఆర్జెడి సురేష్ కుమార్ నిర్లక్ష్యం వల్లే జిల్లాలో విద్యా ప్రమాణాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. గతంలో కడప జిల్లాలో వారి పదవీకాలంలో కూడా ఇలాంటి ఆరోపణలు వినిపించాయని గుర్తు చేశారు. బోధన ప్రమాణాలు, ప్రిన్సిపల్స్ బాధ్యతలపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో అవ్యవస్థలు, మార్కుల కేటాయింపులో స్పష్టత లేకపోవడం వంటి అంశాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అవినీతి జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ప్రైవేట్ జూనియర్ కళాశాలలతో సంబంధాల నేపథ్యంలో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఈ పరిణామాల వల్ల ప్రధానంగా నష్టపోయింది విద్యార్థులేనని ఆయన స్పష్టం చేశారు. తగిన బోధన, సరైన మార్గదర్శకత్వం లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోలేకపోయారని, వారి భవిష్యత్తుపై దీని ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల శాతం తగ్గిపోవడం కేవలం గణాంకం మాత్రమే కాకుండా, వారి కలలు, ఆశయాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించాలని పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పీడీఎస్ యు నాయకులు ఖాదర్ భాష, భాస్కర్, మహేశ్వర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి నిర్మాణానికి రూ.20 వేలు విరాళం ఇచ్చిన కాంగ్రెస్ నేత ఎస్.రెడ్డీ సాహెబ్



మదనపల్లి: మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండలం పిట్టవాండ్లపల్లి సమీపంలో కొత్త చెరువు వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన బోయకొండ గంగమ్మ ఆలయ నిర్మాణానికి మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎస్.రెడ్డీ సాహెబ్ తన సొంత నిధులతో 20 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణ ప్రదాతలు బి.నాగరాజు, గంగులమ్మ దంపతుల ఆహ్వానం మేరకు ఆదివారం మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ నిర్మాణంలో ఉన్న బోయకొండ గంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు తలపెట్టిన గంగమ్మ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.20 వేల రూపాయలు రెడ్డీ సాహెబ్ వారికి అందజేశారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డీ సాహెబ్ తోపాటు నిమ్మనపల్లె మండల మాజీ అధ్యక్షుడు, జిల్లా మైనారిటీ కార్యదర్శి ముబారక్ ఖాన్, నిమ్మనపల్లె బిసి సెల్ మాజీ అధ్యక్షుడు ఆర్ నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి, సుబ్బన్న, వెంకటప్ప కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవల్లో వేగం-- పారదర్శకతకు ప్రాధాన్యం

-పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

-ప్రజలలో రెవెన్యూ శాఖపై సంతృప్తి స్థాయిని పెంచాలి

-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

అన్నమయ్య : రెవెన్యూ సేవల్లో వేగం పారదర్శకతతో పెండింగ్ దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రెవిన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. మదనపల్లి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో శనివారం రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రెవెన్యూ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో వివిధ అంశాలపై సమగ్రంగా సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలలో రెవెన్యూ శాఖపై సంతృప్తి స్థాయి పెరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. పీజీఆర్ఎస్ (ూబఎ–శ్రీఱఛ +తీఱవఙుఅఛవ =వసతీవంయిశ్రీ ూఎర్‌వఎ) ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు 33,153 సమస్యలు రాగా 27,657 సమస్యలను 83.42% పరిష్కరించడం జరిగిందన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా మిగిలిన వాటిని కూడా త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలు పెట్టిన ప్రతి అభ్యర్థనను ప్రాధాన్యంగా తీసుకొని ఆలస్యం లేకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని తక్షణమే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ నిర్వహణపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. గత డిసెంబర్ నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజన్లో 756 దరఖాస్తులు అందగా 339 ని నాణ్యతగా పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని కూడా మార్గదర్శకాలు అనుసరించి వేగంగా పరిష్కరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు చేరువగా సమస్యలు పరిష్కరించే వేదికగా రెవెన్యూ క్లినిక్స్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, అక్కడే ఎక్కువ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 22ూ చుక్కల భూముల సమస్యల పరిష్కారం కీలక అంశమని పేర్కొంటూ, పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, చట్టపరమైన విధానాల్లో స్పష్టతతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. మ్యుటేషన్ ప్రక్రియలను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూమి యాజమాన్య మార్పులకు సంబంధించి ఎలాంటి ఆలస్యం లేకుండా నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. అలాగే రీ-సర్వే పనులను కచ్చితత్వంతో, నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇతర రెవెన్యూ అంశాలపైనా సమగ్రంగా సమీక్షించి, ప్రతి స్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. కోర్టు కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. ఇందులో ఏదైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. అలాగే జీరో ఖాతాలు, హౌసింగ్ ఫర్ ఆల్, భూ సేకరణ, ఈ ఆఫీస్ ఫైల్స్ నిర్వహణ తదితరాలపై తీసుకోవాల్సిన చర్యలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగభూషణం, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తాసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు, చంద్రబాబు

-హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. బీటెక్ రవిలి

పులివెందుల : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్న క్యాంటీన్ వద్ద నేడు పండుగ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్నంటాయి. కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య ఆయన కేక్ కట్ చేసి చంద్రబాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ?అనంతరం అన్న క్యాంటీన్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీటెక్ రవి స్వయంగా పాల్గొని, అక్కడికి వచ్చిన సామాన్యులకు, పేదలకు అన్నదానం వడ్డించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రారంభించిన అన్న క్యాంటీన్లు నేడు ఎందరికో ఆసరాగా నిలుస్తున్నాయని, ఆయన పుట్టినరోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర శిల్పి, అలుపెరుగని ప్రజాసేవకుడు చంద్రబాబు నాయుడు

-హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారెడ్డి భరత్ రెడ్డి



పులివెందుల : పులివెందుల మార్కెట్ యార్డ్ వేదికగా నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి మరియు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా మారెడ్డి భరత్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. ఆయన అపారమైన అనుభవం, దార్శనికత వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి తామంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# నవ్యాంధ్ర శిల్పి, అలుపెరుగని ప్రజాసేవకుడు చంద్రబాబు నాయుడు

-హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మారెడ్డి భరత్ రెడ్డి

పులివెందుల : పులివెందుల మార్కెట్ యార్డ్ వేదికగా నవ్యాంధ్ర నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తొండూరు మండల టీడీపీ పరిశీలకుడు మారెడ్డి భరత్ రెడ్డి మరియు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. మార్కెట్ యార్డ్ కార్యాలయం వద్ద నాయకులు భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా మారెడ్డి భరత్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ని కొనియాడారు. ఆయన అపారమైన అనుభవం, దార్శనికత వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గడ్డం అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధికి తామంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఆర్టీఐకి స్పందించని ఎంపీడీవో కార్యాలయం

-గడువు ముగిసినా సమాచారం లేదు

-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

-హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్

వేముల : సమాచారం హక్కు చట్టం కింద సమర్పించిన దరఖాస్తుకు స్పందన లేకపోవడంతో వేములలో ఎంపీడీవో కార్యాలయంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫిబ్రవరి 21న స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వివిధ అంశాలపై సమాచారం కోరుతూ ఆర్టీఐ దరఖాస్తు సమర్పించినప్పటికీ, చట్టబద్ధ గడువు దాటినా సమాచారం ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి. హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ మండల అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రజలకు సమాచారం ఇవ్వడం చట్టబద్ధ హక్కు అని తెలిపారు. గడువు ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం సరైంది కాదన్నారు.సమాచారం ఇవ్వడంలో పారదర్శకత లేకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు.సమాచారం ఎందుకు ఇవ్వడం లేదు..? ఏమి దాచిపెడుతున్నారు..? అంటూ అధికారులను ప్రశ్నించారు.ఇకనైనా వెంటనే పూర్తి వివరాలు వెల్లడించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆర్టీఐ చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేదలకు కడుపు నింపే పథకం అన్న క్యాంటీన్

-టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి

వేముల : ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని కేవలం ?5లకే అందించే లక్ష్యంతో అన్న క్యాంటీన్లను టిడిపి ప్రభుత్వం పునరుద్ధరించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందని టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి పేర్కొంటూ, చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రివ నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన సందర్భంగా పులివెందులలోని అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటుచేసిన కేకు ను టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి కేక్ కటింగ్ చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లో ఉచిత భోజనం అందించడం జరుగుతుంది. అందులో భాగంగా అన్నా క్యాంటీన్లోకి వెళ్లి పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో 30 వ వార్డు మాజీ కౌన్సలర్ షాహిద ,హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా నల్ల గారి భాస్కర్ రెడ్డి, వేముల మండల టిడిపి నాయకులు పులివెందుల టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు అభిమానులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ధాన్యాల సేకరణ

సింహాద్రిపురం : సింహాద్రిపురం లోసోమవారం మహిళలలు బాలికలు 12 దాన్యల పతి గొలుసు అంటూ వీధి వీధి తిరుగుతూ ధాన్యాలను సేకరించారు. వచ్చే నెల మే 1 న మొలకల పౌర్ణమి సంపద గౌరీ వైశాఖ పౌర్ణమి కూర్మ జయంతిబుద్ధజయంతి పేరిట సమూహి కంగా మహిళలు భక్తి శ్రద్ధలమధ్యవేడుకలను నిర్వ హిస్తారు. మొలకల పౌర్ణమి కి 12 రోజులముందు ఆలయాల ఆవరణ ఇండ్ల పరిసరాల ల లో 70.80కుంపట్లలో సేకరించిన 12 రకాల ధాన్యాలను మొలక పెడుతారు.వీటిలో ఏ ధాన్యం ఏపుగా పుష్టిగాపెరగ నున్నదో వాటిని ఖరీపు లో రైతులు ఆ పంటను సాగు చేయడం అనావాయితీగా వస్తుంది ఈ రోజు సాయంకాలం,కుమ్మరి వారివద్ద నుంచి కుంపట్లుతెచ్చి పసుపు కుంక మాతో పూజచేస్తారు. మంగళవారం రోజు ప్రత్యేక పూజలు నిర్వ హించిమొలక లను పెడుతారు .ఇలా 12 రోజులపాటు ఆయా ప్రాంతాల లో మొలకల వద్ద గౌరమ్మ మరియు అమ్మవారి పాటలను కీర్తిస్తారు మొలకల పూర్ణిమ నకుంపట్లు ను బ్యాండు మేలాల తపేట్ల నడుమ ఊరేగింపుగా వెళ్ళి ఆలయాల వద్ద కాయ కర్పూరం సమర్పించి అక్కడపెడుతారు. ఇలాసింహాద్రిపురంగురజాల బిదినం చర్ల చార్లోపల్లితదితర గ్రామాల లో పూర్వీకల నుంచి సంప్రదాయ బద్దంగా ఈ వేడుకలను నిర్వ హించడంఅనవాయితీగా వస్తోంది.మొలకల పౌర్ణమి మే 1 శుక్రవారం జరగ నున్నదనితెలిపారు.

# తెలుగుజాతి ఖ్యాతి-, అమరావతి రూపశిల్పి చంద్రబాబు

-ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

పులివెందుల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ధీశాలి, అమరావతి రూపశిల్పి అయిన చంద్రబాబు నాయుడు కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా, తెలుగుదేశం కుటుంబానికి ఒక గొప్ప భరోసా అని పేర్కొన్నారు. కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకుంటూ, కష్టం వచ్చిన వేళ కొండంత అండగా నిలిచే మహానాయకుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి దీర్ఘాయుష్షుతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రజా దర్బార్ – ప్రతి సామాన్యుడికి కొండంత భరోసా.

-పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

పులివెందుల : పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి,నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది.వారు అందించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యల సత్వర పరిష్కారానికై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశాను.ప్రజల సమస్యలను శ్రద్ధగా విని,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తామని తెలుపుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని, నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తమ ఇంటి తలుపు తట్టవచ్చునని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు- విశాఖ(దువ్వాడ) రైల్వే ప్రాజెక్టు మంజూరు సరే.

-కడప- రాయచోటి -మదనపల్లి- బెంగళూరు రైల్వే లైన్ మాటేమిటి?

-డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.

వేంపల్లె : నిడదవోలు- విశాఖపట్నం (దువ్వాడ) మధ్య 198 కిలోమీటర్ల పొడవుతో 9889 కోట్ల రూపాయల ఖర్చుతో మూడవ, నాలుగవ రైల్వే లైన్లు వేయాలని, 2030-31 కల్లా పూర్తి చేయాలని ఇటీవల కేంద్ర క్యాబినెట్ నిర్ణయించడం హర్షనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. కానీ అదే సమయంలో కడప- పెండ్లి మర్రి, రాయచోటి, మదనపల్లి,బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గం మాటేమిటిని తులసిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని 2008- 2009 రైల్వే బడ్జెట్ లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం 50%,రాష్ట్రప్రభుత్వం 50% నిధులు భరించే షరతుతో 255.40 కిలోమీటర్ల పొడవుతో 3038 కోట్ల రూపాయల అంచనాతో కడప- పెండ్లిమర్రి- రాయచోటి- మదనపల్లి -బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే ప్రాజెక్టును మంజూరు చేసింది 2010 సెప్టెంబర్ లో ఆనాటి రైల్వే మంత్రి మునియప్ప గారు శంకుస్థాపన కూడా చేశారు. కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21.80 కిలోమీటర్ల పొడవు మేరకు 351 కోట్ల రూపాయల ఖర్చుతో రైల్వే లైన్ నిర్మించడమైంది. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 132. 39 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్నా పనులు పునః ప్రారంభం కాలేదు. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి పార్టీలే అధికారంలో ఉన్నాయి. నిజంగా డబుల్ ఇంజన్ రాష్ట్రానికి మేలు చేసేది అయితే రాష్ట్ర ప్రభుత్వము తన వాటా నిధులు విడుదల చేసి గాని,లేదా కేంద్ర ప్రభుత్వమే నూరు శాతం నిధులు భరించి విధంగా గానీ ఏర్పాటు చేసి వెంటనే కడప -రాయచోటి -బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే పనులు పునః ప్రారంభించాలని తులసి రెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# షకీనాబీకి శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి.



వేంపల్లె : వేంపల్లె మండలం పాములూరు గ్రామానికి చెందిన మహబూభాషా మాతృమూర్తి షకీనాబీ సోమవారం అకస్మాత్తుగా గుండెపోటుతో స్వర్గస్తురాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నావూ వినయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు రఘునాథరెడ్డి,మునిరెడ్డి,షబ్బీర్, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ స్వామి తదితరులు పాములూరు చేరుకొని షకినాబీకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక తప్పదు అన్న ప్రకృతి ధర్మాన్ని అనుసరించి షకీనాబీ భౌతికంగా మన నుంచి దూరమైనప్పటికీ ఆవిడ జ్ఞాపకాలు, స్మృతులు నిరంతరం మన చుట్టూ పరిభ్రమిస్తూనే ఉంటాయన్నారు. షకినాబీ ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు ఆవిడ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు.

వేంపల్లె : వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, చంద్రబాబు నాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథంలో నడిపిస్తున్న ఆశాజ్యోతి అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన పడుతున్న తపన అనితరసాధ్యమని కొనియాడారు. దేశవ్యాప్తంగా వస్తున్న పెట్టుబడుల్లో మన రాష్ట్రానికి గణనీయమైన వాటా రావడానికి చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకమే కారణమని పేర్కొన్నారు. విచ్ఛిన్నకర శక్తులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, వాటన్నింటినీ అధిగమించి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆయన నాయకత్వంలో మన రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు మరియు అన్నదానాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం : భూమిరెడ్డి ఉమాదేవి



పులివెందుల : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారత దిశగా అడుగులు వేగంగా పడుతున్నాయని, మహిళా పక్షపాతి అయిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే ఆడబిడ్డల అభివృద్ధి సాధ్యమని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి స్పష్టం చేశారు. పులివెందుల ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు ఆమె స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ మహిళలే రాష్ట్ర ప్రగతికి చోదక శక్తులు: గత ప్రభుత్వంలో మహిళా సంఘాలను విస్మరించారని, కానీ నేడు చంద్రన్న నేతృత్వంలో మహిళా సంఘాలకు పూర్వ వైభవం వస్తోందని ఆమె పేర్కొన్నారు. సాంకేతిక విప్లవం స్మార్ట్ పాలన – స్మార్ట్ మహిళ" అనే నినాదంతో ప్రతి మహిళా కార్యకర్తకు సాంకేతికతను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో గ్రామ సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలని, రాబోయే రోజుల్లో మహిళా లోకం మరింత ఉజ్వల భవిష్యత్తును చూడబోతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్‌డిఓ చిన్నయ్య , ప్రాజెక్ట్ మేనేజర్ ధనంజయ , నియోజకవర్గంలోని ఏడు మండలాల ఏపిఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలి

**–జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి.ప్రవీణ్ కుమార్**




పులివెందుల : పులివెందుల పట్టణంలోని ఏపీ కార్ల్ వేదికగా ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డీపీఎం) ఎస్.వి.ప్రవీణ్ కుమార్ హాజరై,ఐ.సి.ఆర్.పి లకు మరియు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ?కరువు ప్రభావాన్ని తగ్గించడానికి మరియు రైతుల సాగు విధానంలో మార్పులు తీసుకురావడానికి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని డీపీఎం కోరారు. ముఖ్యంగా రైతుల బీడు భూములలో నష్టం కలగకుండా ఏ రకమైన మోడల్స్ వేయాలనే అంశంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ?ఆఫ్ మూన్ మోడల్ వేసే రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని,దీనిని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ప్రతి రైతు చేత తప్పనిసరిగా పీఎండీఎస్ (వర్షాలకు ముందు పొడి విత్తుట) వేయించాలని అధికారులను ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం వసంతకుమారి, ఎన్.ఎఫ్.ఏ నరసింహారెడ్డి, మేరీ,చంద్రమౌలేశ్వర్ రెడ్డి, ట్రైనర్లు భాస్కర్ రెడ్డి,ప్రతాప్, సునీల్,వీరనారాయణ గంగిరెడ్డి,చంద్రమ్మ,నూర్జహాన్, మాధవి మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు వంద పుట్టినరోజులు జరుపుకోవాలి

**–రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు**



రాయచోటి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు76వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మాసాపేట లో వెలిసిన శ్రీవెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శుభవాసి ప్రసాద్ ప్రత్యేకంగా తయారు చేసిన 76 కేజీల పసుపు రంగులో ఉన్న కేక్ ను సోమవారం పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేశారు. ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా చంద్రబాబు పుట్టినరోజున ఒకరికొకరు కేక్ తినిపించుకుని పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలు ఎంతో అనవసరం అని ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఇలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు 100 పుట్టినరోజులు జరుపుకోవాలని వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఈ కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇర్షాద్, మన్నేరు,బడిశెట్టి రవి, గోల్డ్ ఖదీర్, మండి ఫారుక్, శీను,షకీల్, ఫయాజ్, హోటల్ ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరుకున్న వైఎస్ జగన్ కి పార్టీ శ్రేణుల ఘనస్వాగతం

**–నేడు నియోజకవర్గ పరిధిలో పర్యటించనున్న జగన్**



పులివెందుల : వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడు రోజుల కడప జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం పులివెందులకు చేరుకున్నారు. జిల్లావ్యాప్తంగా వైసీపీ శ్రేణులు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు.పర్యటనలో భాగంగా నేడు ఉదయం వైఎస్ జగన్ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఉదయం 9 గంటలకు పులివెందులలోని తన నివాసం నుంచి రోడ్డు మార్గాన లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి బయలుదేరి వెళతారు.ఇటీవలే మరణించిన వైఎస్సార్సీపీ సీనియర్ నేత దివంగత సుధాకర్ రెడ్డి నివాసానికి చేరుకుని,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు.అనంతరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పనున్నారు. ?మాజీ సీఎం పర్యటన నేపథ్యంలో లింగాల మండలం మరియు ఇప్పట్ల గ్రామంలో వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరేనియం నిర్వాసితుల నియామకాల్లో పక్షపాతం వద్దు..

**–భూ నిర్వశితులందరికి తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలి**

**–పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**

వేముల : యూరేనియం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని స్పష్టం చేస్తున్నాము. గత పాలకుల కనుసన్నల్లో మెలుగుతూ ఈసీ ఐ ఎల్ ఉద్యోగి నవీన్ కుమార్ రెడ్డి కేవలం ఎంపీ అవినాష్ రెడ్డికి కొమ్ముకాస్తూ, ఒక రాజకీయ పార్టీ వారి తరపున మాత్రమే ఉద్యోగాలు ఇవ్వడం చాలా తప్పు అని బి టెక్ రవి పులివెందుల ఆర్డీఓ ని ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ నిర్వహించినప్పుడు వచ్చే పారదర్శకమైన జాబితా ఆధారంగా మాత్రమే నియామక ప్రక్రియ చేపట్టాలని, అప్పటి వరకు ఎలాంటి నియామకాలను పరిగణనలోకి తీసుకోవద్దని అధికారులకు సూచించాము. అధికారులు పాత పద్ధతులు వీడి, ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలి, లేని పక్షంలో చర్యలు తప్పవు. అదేవిధంగా యూరేనియం ప్రభావంతో తీవ్రంగా నష్టపోతున్న కొట్టాల గ్రామ తరలింపుపై అధికారులు తక్షణమే స్పష్టతనిచ్చి, నిర్వాసితులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము



అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు పార్థసారథి రెడ్డి ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లును పదేళ్లు వాయిదా వేసేందుకు భాజపా కుట్ర

**–పిసిసి జనరల్ సెక్రటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ)**

రాయచోటి : మహిళా రిజర్వేషన్ బిల్లును మరో పదేళ్లకు వాయిదా వేసేందుకు భాజపా ప్రభుత్వం కుట్ర పన్నిందని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించిన విషయం అందరికీ తెలిసిందే అని పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ (సీఎల్పీ) అన్నారు.మంగళవారం స్థానిక పాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దక్షిణ భారతదేశ గళాన్ని నొక్కేందుకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాల లోక్సభ నియోజకవర్గాల సంఖ్యను తగ్గించి ఆ రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రయత్నిస్తుందని రాహుల్ గాంధీ ఆరోపించిన విషయం కూడా దేశ ప్రజలకు బాగా తెలుసు అని చెప్పారు. 2023 మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలు చేస్తే కాంగ్రెస్ మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది అన్నారు. ఈ బిల్లును పదేళ్లు వాయిదా వేయాలని భాజపా భావిస్తుందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. భాజపా చేస్తున్న ఒక్కొక్క కుట్ర అది కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుతుందని, భవిష్యత్తులో రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేస్తాయని ఆయన చెప్పారు.

# భవిత కేంద్రాలకు మాడ్యూల్స్ పంపిణీ




శ్రీ సత్య సాయి : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు భవితా కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు బోధించడానికి సమగ్ర శిక్ష తరపున ప్రతి మండలానికి మాడ్యూల్స్ ను శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి జి. కృష్ణప్ప మంగళవారం మాడ్యూల్స్ ను పంపిణీ చేశారు. ఈ మ్యాడ్యూల్స్ ను జిల్లా లోని అన్ని భవితా కేంద్రాలకు అందించడం జరిగిందని సహిత విద్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్పీ పుల్లన్న తెలిపారు . ఈ సందర్భంగా ఇంచార్జ్ ఏపీసీ మాట్లాడుతూ ఈ మాడ్యూల్స్ ని పిల్లలకు అర్థమయ్యే విధంగా వారు ఒక్కొక్క పిల్లవాడు ఒక్కొక్క విధమైన ప్రతిభను కలిగి ఉంటారన్నారు.. వారి ప్రతిభా సామర్థ్యాలను బట్టి మాడ్యూల్స్ ను ఉపయోగించి వారి సామరాధ్యలను ను మరింత మెరుగయ్యే విధంగా చేయాలన్నారు . సహిత విద్యా సమన్వయ కర్త డాక్టర్ ఎస్పీ పుల్లన్న మాట్లాడుతూ మాడుల్స్ ను ఉపయోగించి విద్య అభ్యసన ప్రక్రియ ను సమర్ధ వంతంగా నిర్వహించమని మండలంలోని ప్రతి ఐ ఈ ఆర్ పి కి చెప్పడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష సూపరింటెండెంట్ బలరామిరెడ్డి మరియు ఐ ఈ ఆర్ పి లు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రమేష్ బాబు, మల్లికార్జున పాల్గొన్నారు .

# ట్రబులింజన్ సర్కార్ గా తయారైన డబులింజన్ సర్కార్.

**– డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**

వేంపల్లె : కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండడం వల్ల డబులింజన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్ కు మేలు జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమిళనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పింది నిజమే అయితే డబులింజన్ సర్కార్లో ఆంధ్రప్రదేశ్ కు సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఎందుకు అమలు కాలేదు అని సూటిగా ప్రశ్నించారు. విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ డబులింజన్ సర్కార్లో ఎందుకు అమలు కాలేదు.? విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారం కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సమీకృత ఉక్కు కర్మాగారం డబుల్ ఇంజన్ సర్కార్ లో ఎందుకు అమలు కాలేదు.? విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారము దుగ రాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు డబుల్ ఇంజన్ సర్కార్లో ఎందుకు నిర్మించలేదు? విభజన చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారము ఆంధ్రప్రదేశ్లో రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వము గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలి. డబుల్ ఇంజన్ సర్కార్ లో ఎందుకు ఇవ్వలేదని తులసి రెడ్డి ప్రశ్నించారు. విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసి జాతికి అంకితం చేయాలి . 12 సంవత్సరాలైనా ఎందుకు నత్తనడక సాగుతోందని తులసిరెడ్డి ప్రశ్నించారు. కాగ్ నివేదిక ప్రకారం 2023 –24 ఆర్థిక సంవత్సరంలో వైకాపా ప్రభుత్వ పాలనలో కేంద్రం నుండి రాష్ట్రానికి 34,698 కోట్ల రూపాయల గ్రార్ రాగా 2024 – 25 లో డబుల్ ఇంజన్ సర్కార్ లో కేవలం 20135 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్రం నుండి గ్రాంట్ వచ్చింది.అనగా 1 4,5 6 3 కోట్ల రూపాయలు నిధులు తగ్గిపోయాయి.



పైన పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే డబుల్ ఇంజన్ సర్కార్ లో మేలు జరగకపోగా కీడు జరిగినట్లు స్పష్టంగా అర్థం అవుతుంది . డబుల్ ఇంజన్ సర్కార్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా, డొక్కు ఇంజన్ సర్కార్గా తయారైనట్లు స్పష్టంగా అర్థం అవుతుందని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు.

# రాకేష్ యాదవ్ కు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి.



వేంపల్లె : కడప జిల్లా, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం, వేంపల్లి మండలం, చింతలమడుగు గ్రామానికి చెందిన నల్ల మేకల రామస్వామి మనుమడు నల్ల మేకల రాకేష్ యాదవ్ సోమవారం నెల్లూరు --ముత్తుకూరు రహదారిపై రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులయ్యారు. రాకేష్ యాదవ్ ముత్తుకూరు లోని ఓ కళాశాలలో ఫార్మా డి మూడవ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం రాకేష్ యాదవ్ పార్థివదేహానికి చింతల మడుగు పల్లిలో రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,నామా వినయ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. రాకేష్ పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.

# పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే క్రమశిక్షణ, నిబద్ధత ఉండాలి

**–డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి**

**–పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ఉచిత కోచింగ్**

**ముగింపు సమావేశంలో**



పులివెందుల : పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే క్రమశిక్షణ, నిబద్ధత ఉండాలి అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ ఆఫీసర్ మరియు రామతులసమ్మ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి లు పేర్కొన్నారు.స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలీసెట్,ఏపీఆర్ జేసీ ప్రవేశాలకు పాత సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత కోచింగ్ ముగింపు సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. గత 15 రోజుల పాటు చేపట్టిన 15 నమూనా పరీక్షలలో బాలుర విభాగం లో ప్రతిభ చూపించి ప్రథమ స్థానంలో వేద వ్యాస్ రెడ్డి, ద్వితీయ స్థానం లో గిరీష్ రెడ్డి, తృతీయ స్థానంలో సుఫియాన్ లు నిలవగా... బాలికల విభాగం లో ప్రథమ స్థానం దీపిక, ద్వితీయ స్థానం రూప, తృతీయ స్థానం సలోని లు నిలిచారు. ఈ విద్యార్థులకు డాక్టర్ రవీంద్రారెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారి చంద్రశేఖర్ రావ్,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, లింగాల మండల విద్యా శాఖ అధికారి రామక్రిష్ణయ్య, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి,డాక్టర్ ఓబుల్ రెడ్డి, వెంకటనారాయణ, సుబ్బారెడ్డి,నరేంద్ర గుప్తా,కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, శేష మహేశ్వరమ్మ, శ్రీదేవి,విజయానందన్ రెడ్డి, వీర భాస్కర్,శివ గంగాధర్ రెడ్డి, సురేష్ రెడ్డి,సూర్య నారాయణ రెడ్డి,సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా బహుమతులు మరియు ఉపాధ్యాయ బృందం కి జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవిలో పేద విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చిన ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణ తో ముందుకు సాగితే ప్రతి విద్యార్థికి విజయం దక్కుతుందని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లిన తర్వాత రాజు లాగా సేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మాట్లాడారు. చివరగా నిర్వాహకులు రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లె లో పెట్రోల్ కష్టాలు.

వేంపల్లె : వేంపల్లె లో మంగళవారం స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యా వారు. వేంపల్లెలో స్థానిక పెట్రోల్ బంకుల్లో మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పెట్రోల్ బంకులలో పెట్రోల్ మరియు డీజిల్ లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవ్వడం జరిగింది. స్థానికంగా ఉన్న కొంతమంది వాహనదారులు మరియు నిత్యం వాహనాల ద్వారా సరుకు రవాణా చేయు కొంతమంది చిరు వ్యాపారస్తులు డీజిల్ లేకపోవడం వల్ల అలాగే బతుకు జీవుడా అని మోటార్ సైకిల్ పై నిత్యం ప్రయాణించు చిరు ఉద్యోగులు వ్యాపారచులు ఇబ్బందులకు గురయ్యారు.

# పండుగ వాతావరణం లో పదవీ విరమణ కార్యక్రమం

**–విద్యాభివృద్ధికి వెంకటనాయుడు సేవలు, వెలకట్టలేనివి**



పులివెందుల : పులివెందుల మండలం అచ్చవెల్లి గ్రామం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంబూరి వెంకట నాయుడు పదవీ విరమణ సందర్భంగా సి. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత లో పాఠశాల ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, మధుసూదన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖదికారి –2 ఎస్. రామానాయుడు , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు ఎమ్ ఈ ఓ మాట్లాడుతూ వెంకట నాయుడు గణితం ఉపాధ్యాయుడుగా, ఎమ్ ఆర్ పి గా తన ఉద్యోగ జీవితం లో 37 సంవత్సరం లపాటు సుధీర్ఘ ప్రయాణం చేసి విద్యార్థుల చైతన్యమునకు ఎనలేని కృషి చేసి అంకిత భావంతో సేవాలందిస్తూ వివాదరహితుడిగా పేరొందాడని చెప్పారు ఇంకా సింహాద్రిపురం, లింగాల మండల విద్యాశాఖధికారులు శ్రీమతి శారదదేవి, రామకృష్ణయ్య, విశ్వనాథరెడ్డి,వెంకట నాయుడు విద్యాభివృద్ధికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు సజ్జల రమణారెడ్డి బండి సుధాకర్ రెడ్డి నారాయణ స్వామి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి,ఏ సి గంగిరెడ్డి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మహేశ్వర రెడ్డి దాదాపీర్ లు కూడా వెంకటనాయుడు గురించి మాట్లాడారు. చివర గా పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, అంగడి నాగేంద్ర, సూర్యుడు నాయక్, మధుసూదన్ రెడ్డి, నాగరాజు నాయక్, వల్లి సాహెబ్ శ్రీనివాసులు బాలయ్య, జార్జ్, సరోజవాణి, విజయలక్ష్మి,, మరియు విద్యార్థుల బృందం వెంకటనాయుడు దంపతులను ఘనంగా సన్మానం చేశారు

# రెడ్లపై పెరుగుతున్న అన్యాయం ఖండనీయం

**–అశోక్ బాబుకు ఒక న్యాయం.. వెంకట్రామిరెడ్డికి మరో న్యాయమా?**

**–రెడ్డి డెవలప్మెంట్ సొసైటీ ఆగ్రహం**



పులివెందుల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని,ఒకే రకమైన సమస్యపై ఇద్దరు వ్యక్తులకు రెండు వేర్వేరు న్యాయాలు అమలు చేయడం దారుణమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏపీ యన్ జి ఓ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి ఎమ్మెల్సీ పదవి పొందారని గుర్తుచేశారు.కానీ అదే సమయంలో ఉద్యోగుల సమస్యలపై గళమెత్తిన నాయకుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని అసిస్టెంట్ సెక్రటరీ పదవి నుండి డిస్మిస్ చేయడం శుద్ధ కక్ష సాధింపు చర్యేనని ఆయన విమర్శించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం ద్వారా ప్రభుత్వం తన వైఫల్యాలను దాచలేదని హితవు పలికారు. రెడ్లకు గౌరవం,విలువ మరియు సమాన న్యాయం ఇచ్చే ప్రభుత్వాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చిందని రెడ్డి సోదరులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాకర్ల వెంకట్రామిరెడ్డి పై తీసుకున్న డిస్మిస్ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలి. అన్ని కమ్యూనిటీలకు సమాన న్యాయం చేకూర్చాలి. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లెక్కల మణికంఠ రెడ్డి,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదిన సేవ కార్యక్రమాలు

**–అంధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం**

పులివెందుల : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంధుల ఆశ్రమం నందు ఘనంగా అన్నదాన కార్యక్రమం మధుసూదన్ రెడ్డి తండ్రి తూగుట్ల రామచంద్రారెడ్డి ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా ఆశ్రమవాసులకు భోజనాలను వడ్డించారు.తన కుమారుడు ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రియాజ్,శివ,ఫయాజ్,శ్యామ్, నిఖిల్,అక్రమ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాజకీయ రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్న మధుసూదన్ రెడ్డికి సోషల్ మీడియా వేదికగా మరియు వ్యక్తిగతంగా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తా

-పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బర్ నిర్వహించిన బీటెక్ రవి



పులివెందుల : పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి .ఈ సందర్భంగా ప్రజల నుండి పలు సమస్యలను స్వీకరించడం జరిగింది.అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు విని సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునేలా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సత్తార్ ను పరామర్శించిన తులసి రెడ్డి.



వేంపల్లె : వేంపల్లి కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, డ్రైవర్ అయిన సత్తార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని మంగళవారం వేంపల్లిలోని తన ఇంటికి వచ్చాడు.ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వినయ్ బుధవారం వేంపల్లి లో సత్తార్ ను పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# మహిళాలు శక్తివంతంగా ఉంటేనే దేశం బాగుంటుంది

-సైబర్ నేరాలపై దూరంగా ఉండాలి

-పులివెందుల డిఎస్పీ మురళి నాయక్

వేంపల్లె : మహిళలు శక్తి వంతంగా ఉంటేనే దేశం బాగుంటుందని అందుకోసమే పోలీస్ శాఖ మహిళాల భద్రత కోసం పాటు పడుతున్నదని పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ పేర్కొన్నారు. కడప పోలీస్ ఆధ్వర్యంలో మహిళ భద్రతపై బుధవారం స్థానిక ఎంఎంఆర్ కళ్యాణమండపంలో మహిళాలకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహిళాలపై జరుగుతున్న వేధింపులను అరికట్టేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని కోరారు. బాలికలకు ఇన్ స్టా గ్రాం ను నమ్మరాదని చెప్పారు. మహిళలపై జరిగే వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు వంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీసు సహాయం తీసుకోవాలని సూచించారు. మహిళల రక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశలో బాలికలు తప్పు చేస్తే జీవితం నాశనం అవుతుందని చెప్పారు. సిఐ నర్సింహులు మాట్లాడుతూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని చెప్పారు. అలాగే అపరిచిత కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని తెలిపారు. పాఠశాలలకు వెళ్లేటప్పుడు అబ్బాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాలికలు వారి హద్దులో ఉండాలని కోరారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల సమయంలో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లకు వెంటనే ఫోన్ చేయాలని కోరారు. మహిళల భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని కోరారు. సోషల్ మీడియాను నమ్మరాదని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐలు తిరుపాల్ నాయక్, తాయార్ హుస్సేన్, శ్రీనువాసరావు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, వెలుగు ఎపిఎం వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు, డ్వాక్రా మహిళలు, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది

-ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తా

-రానున్న రోజులు మంచి రోజులు వస్తున్నాయి

-అడుగడుగునా వైయస్ జగన్ కి ఘన స్వాగతం





పులివెందుల : వైసిపి పార్టీ ప్రతి కార్యకర్తకు నాయకునికి అండగా నిలుస్తుందని రానున్న రోజులు మంచి రోజులు మనకు వస్తున్నాయని ప్రతి సమస్యను పరిష్కారం చూపుతానని భరోసా కల్పించగా, వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో అడుగడుగునా నీరాజనం పలికారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందులలో లింగాల మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఇప్పట్ల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ జగన్, అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా కడప--పార్నపల్లి రహదారిపై రాజారెడ్డి కాలనీకి చెందిన ప్రజలు జగన్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా తమ ఇళ్లను కోల్పోతున్నామని, సరైన పరిహారం అందడం లేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న వైయస్ జగన్, న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్యాయం జరగనివ్వమని, వారి పక్షాన ఎప్పుడూ నిలబడతామని స్పష్టం చేశారు. పులివెందుల పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యలు, అభిప్రాయాలను స్వయంగా ?? తెలుసుకున్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న వైయస్ఆర్సీపీ నాయకుడు దివంగత పుల్లారెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి -- అమృత రెడ్డి దంపతులను జగన్ ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించారు. పులివెందుల పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యలు, అభిప్రాయాలను స్వయంగా ?? తెలుసుకున్నారు. లింగాల మండలం ఇప్పట్ల గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న వైయస్ఆర్సీపీ నాయకుడు దివంగత పుల్లారెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి -- అమృత రెడ్డి దంపతులను జగన్ ఆశీర్వదించారు. అలాగే అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు, లింగాల మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ తరహాలో 'గ్రాడ్యుయేషన్ డే'

-సొంత ఖర్చులతో వేడుకలు నిర్వహించిన ఉపాధ్యాయులు

-ప్రతిభావంతులకు నగదు బహుమతులు పంపిణీ చేసిన హెచ్ఎం



పులివెందుల : స్థానిక రమణప్ప సత్రం నందలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 5వ తరగతి విద్యార్థులకు 'గ్రాడ్యుయేషన్ డే' మరియు వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలకు మాత్రమే పరిమితమయ్యే ఈ సంస్కృతిని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు.5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల ఎంఈఓ-1 చంద్రశేఖర్ రావు, ఎంఈఓ-2 రామానాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని ఉపాధ్యాయుల చొరవతో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.?పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వద్ది వరలక్ష్మి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'టాలెంట్ టెస్ట్' నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మొత్తం రూ. 7,500 నగదు బహుమతులను అందజేశారు. అలాగే ఎస్ఏ-2 (ఎస్ ఏ-2) పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి,అత్యధిక హాజరు శాతం ఉన్న పిల్లలకు ఆయా తరగతి ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. పాఠశాల పురోగతి పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు,నృత్యాలు, పాటలు ఆహూతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సూర్యనారాయణ రెడ్డి,సుమాంజలి,శిరీష, ఫారీదా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరగా హెచ్ఎం వరలక్ష్మి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ తరహాలో 'గ్రాడ్యుయేషన్ డే'

-విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలి

-ప్రతిభావంతులకు నగదు బహుమతులు పంపిణీ చేసిన హెచ్ఎం

పులివెందుల : పులివెందులలోని రమణప్ప సత్రం నందలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం 5వ తరగతి విద్యార్థులకు 'గ్రాడ్యుయేషన్ డే' మరియు వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సాధారణంగా ప్రైవేట్ పాఠశాలలకు మాత్రమే పరిమితమయ్యే ఈ సంస్కృతిని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతో నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు.5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు తోటి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల ఎంఈఓ-1 చంద్రశేఖర్ రావు, ఎంఈఓ-2 రామానాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవని ఉపాధ్యాయుల చొరవతో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.?పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వద్ది వరలక్ష్మి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 'టాలెంట్ టెస్ట్' నిర్వహించి అందులో ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున మొత్తం రూ. 7,500 నగదు బహుమతులను అందజేశారు. అలాగే ఎస్ఏ-2 (రూా-2) పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన వారికి,అత్యధిక హాజరు శాతం ఉన్న పిల్లలకు ఆయా తరగతి ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. పాఠశాల పురోగతి పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు,నృత్యాలు, పాటలు ఆహూతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సూర్యనారాయణ రెడ్డి,సుమాంజలి,శిరీష, ఫారీదా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.చివరగా హెచ్ఎం వరలక్ష్మి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీవాణి దర్శన టికెట్ల కేటాయింపులో కీలక మార్పులు

తిరుమల : భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించిన దర్శన టికెట్ల కేటాయింపులో పలు మార్పులు చేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రోజుకు 1500 శ్రీవాణి టికెట్లను టీటీడీ ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచుతోంది. వీటిలో 500 దర్శన టికెట్లను మూడు నెలల ముందుగా ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ కింద విడుదల చేస్తుండగా,మరో 200 టికెట్లను తిరుపతి విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కింద జారీ చేస్తోంది. తాజా నిర్ణయం ప్రకారం,రోజువారీ కరెంట్ బుకింగ్ కోటాలో అందుబాటులో ఉన్న 800 శ్రీవాణి దర్శన టికెట్లలో,ఇప్పటికే రూ.10 వేలు విరాళం చెల్లించి దర్శన టికెట్ కోసం వేచి ఉన్న దాతలకు ప్రతిరోజూ 300 టికెట్లు ప్రత్యేకంగా కేటాయించనున్నారు కొత్త విధానం ఇలా: ఈ సదుపాయం 2025 మే 1 నుంచి విరాళం చెల్లించిన అర్హులైన దాతలకు వర్తిస్తుంది. ఈ 300 టికెట్లను ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు విడుదల చేస్తారు. మధ్యాహ్నం 1 గంటలోపు బుక్ చేసుకున్న భక్తులకు అదే రోజు సాయంత్రం 4 గంటలకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. ఈ విధానం జూన్ 10వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఈ ప్రత్యేక కోటాలో బుకింగ్ కాని టికెట్లను తిరిగి కరెంట్ బుకింగ్ కోటాలో కలుపుతారు. ఈ నూతన విధానం 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి/చిన్నమండెం : "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మా ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి పనిచేస్తోంది" అని రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామ పంచాయతీ పరిధిలోని బోరెడ్డిగారిపల్లెలో గల తన సొంత నివాస ప్రాంగణంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వందలాది మంది ప్రజలు, మహిళలు తరలివచ్చి తమ ఆవేదనలను, క్షేత్రస్థాయి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉదయం నుండి సాగిన ఈ సదస్సులో బాధితులు తాగునీటి ఎద్దడి, సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల పునరుద్ధరణ, సామాజిక పెన్షన్లు, రెవెన్యూ భూ సమస్యలు, హౌసింగ్ (ఇండ్ల మంజూరు), విద్యుత్ లోపాలు మరియు పలు వ్యక్తిగత ఇబ్బందులపై మంత్రికి స్వయంగా వినతిపత్రాలను (అర్జీలను) అందజేశారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి ఒక్క సమస్యను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎంతో ఓర్పుతో, ఆప్యాయంగా విని పరిశీలించారు. అనంతరం పలు సమస్యలపై సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజల అర్జీలపై త్వరితగతిన సానుకూల నిర్ణయాలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని గట్టిగా ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఈ ప్రజా దర్బార్ నిరంతరం కొనసాగుతుందన్నారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన రాయచోటి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందేలా చూస్తామన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో చిన్నమండెం మండల కూటమి ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, సచివాలయ, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో బాధితులు, ప్రజలు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**-గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు రూ.70.40 లక్షల వ్యయంతో 22 ఈ-ఆటో రిక్షాల ప్రారంభం**

**-మదనపల్లె కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపిన కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**

**-తంబళ్లపల్లె నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ తడి-పొడి చెత్త సేకరణ**

**-స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ పిలుపు**



మదనపల్లె : "గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి" అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. తంబళ్లపల్లె అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థాలు, తడి-పొడి చెత్త సేకరణను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు శుక్రవారం మదనపల్లె కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 22 అత్యాధునిక ఈ-ఆటో రిక్షాలను (ఎలక్ట్రికల్ వాహనాలు) జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా పరిషత్ (గ్రా), మండల పరిషత్ సాధారణ నిధులతో ఒక్కో ఈ-ఆటో రిక్షాను సుమారు రూ.3.20 లక్షల వ్యయంతో.. మొత్తం రూ.70.40 లక్షల నిధులతో వీటిని సమకూర్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామాలను ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. ఇంటింటికీ వాహనాలు: తాజాగా సరఫరా చేసిన ఈ-ఆటో రిక్షాలు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలలో ప్రతిరోజూ ఉదయాన్నే ఇంటింటికీ తిరిగి తడి చెత్త, పొడి చెత్త మరియు ఘన వ్యర్థాలను వేరు వేరుగా సేకరించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజల సహకారం: ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను రోడ్లపై, డ్రైనేజీలలో ఎక్కడపడితే అక్కడ పారబోయకుండా.. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, వాహన సిబ్బందికి అందించి గ్రామ స్వచ్ఛతలో భాగస్వాములు కావాలని కోరారు. క్రమం తప్పకుండా చెత్త సేకరణ జరగడం వల్ల సీజనల్ వ్యాధులు అరికట్టవచ్చని, తద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ శాఖ, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ.. పరిశుభ్రమైన వాతావరణం కలిగిన గ్రామలే ఆరోగ్యకరమైన సమాజానికి ప్రతీకలని కొనియాడారు. పారిశుద్ధ్య పాలనను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా (రాశీఎఖుశ్రీ =వంజూశీఅంఆఎఆశ్రీఢఎ) భావించాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని నివారించేందుకు ప్రజలు ముందడుగు వేయాలని, చెత్తను ఇంట్లోనే వేరు చేసి తడి-పొడి వ్యర్థాలుగా అందించాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛతా కార్యక్రమాలకు పోలీస్ యంత్రాంగం తరపున, ప్రజల తరపున సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (ఞూ) రాధమ్మ, జిల్లా పరిషత్ కో-ఆర్డినేషన్ అధికారి (ఞూఞూ) లక్ష్మీపతి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల స్థాయి అధికారులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు (సెక్రటరీలు), పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్థానిక శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**-జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా ఇంటింటి సర్వే**

**-18 ఏళ్లు పూర్తయిన ప్రతి ఒక్క యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలి**


**-జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ -- సెప్టెంబర్ 22న తుది జాబితా విడుదల**

**-ఓటరు సవరణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ పిలుపు**



మదనపల్లె : "అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేని అత్యంత పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడమే జిల్లా యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యం" అని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ బృహత్తర ప్రక్రియ విజయవంతం కావడానికి జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. శుక్రవారం మదనపల్లె కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీల ముఖ్యాధినేతలు, ప్రతినిధులతో ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ (=), ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (×=) కార్యక్రమాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం (జుజ×) జారీ చేసిన తాజా ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా సవరణ పనులను అత్యంత నిష్పక్షపాతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అర్హుడైన పౌరుడికీ ఓటు హక్కు కల్పించడం చట్టపరమైన బాధ్యత అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో లోపాలు లేకుండా చేసేందుకు జూన్ 5వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్లు (ూజూం), బూత్ స్థాయి అధికారులు, మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లకు (ఞజూం) ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహణ విధానం, ఎన్యుమరేషన్ ఫారముల నమోదు, కొత్త ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ, సాంకేతిక అంశాలు మరియు మారుతున్న నిబంధనలపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు నెల రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని స్వయంగా సందర్శించి 'ఇంటింటి సర్వే' నిర్వహిస్తారని కలెక్టర్ వెల్లడించారు. కొత్త ఓటర్ల నమోదు: ఈ సర్వేలో భాగంగా 18 సంవత్సరాలు పూర్తి అయి, అర్హత కలిగిన యువతను కొత్త ఓటర్లుగా చేర్చుకుంటారు. వివరాల నవీకరణ: ఓటరు కార్డులలో తప్పుగా ఉన్న ఫోటోల మార్పు, చిరునామా మార్పులు, ఒకే కుటుంబానికి చెందిన ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకురావడం వంటి వివరాలను నవీకరిస్తారు. బోగస్ ఓట్ల తొలగింపు: మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి గుర్తింపు, ఒకే వ్యక్తికి వివిధ ప్రాంతాల్లో ఉన్న బహుళ ఓట్లను (డూప్లికేట్ ఓట్లు) క్షుణ్ణంగా పరిశీలించి జాబితా నుండి తొలగిస్తామన్నారు. అనర్హుల పేర్లు తొలగించి, నిజమైన అర్హులకే ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# అర్ధరాత్రి ఆవు అడ్డురావడంతో బోల్తాపడిన ప్రైవేట్ బస్సు: పెద్ద ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి



గోపవరం : వైఎస్సార్ కడప జిల్లా గోపవరం మండల పరిధిలోని పి.పి.కుంట సమీప అటవీ ప్రాంతంలో అర్ధరాత్రి వేళ ఘోర రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. అటవీ మార్గంలో ప్రయాణిస్తున్న తరుణంలో హఠాత్తుగా ఆవు అడ్డురావడంతో ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద వివరాల్లోకి వెళ్తే.. విజయవాడ నగరం నుండి అనంతపురం జిల్లా కదిరి పట్టణానికి ప్యాసింజర్లతో బయలుదేరిన ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2:30 గంటల సమయంలో గోపవరం మండలం పి.పి.కుంట అటవీ మార్గంలో ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో చీకట్లో హఠాత్తుగా ఒక ఆవు రోడ్డుకు అడ్డంగా వచ్చింది. వేగంగా వెళ్తున్న బస్సును, ఆవును ఢీకొట్టకుండా కాపాడేందుకు డ్రైవర్ జయప్రసాద్ ఒక్కసారిగా బ్రేక్ వేసి పక్కకు తిప్పాడు. దీంతో బస్సు పూర్తిగా నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కకు ఒరిగిపోయి బోల్తాపడింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 15 మంది ప్రయాణికులు నిద్రలో ఉన్నారు. బస్సు బోల్తా పడటంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలతో కేకలు వేశారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ జయప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు ప్రయాణికులకు ఒంటిపై స్వల్ప గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే 108 అత్యవసర వాహన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం బద్వేల్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. బస్సులోని మిగిలిన 12 మంది ప్రయాణికులు ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న గోపవరం పోలీసులు తక్షణమే ప్రమాద స్థలానికి చేరుకుని రహదారిపై ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదానికి గురైన బస్సు వివరాలను సేకరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. కాగా, మైదకూరు--బద్వేల్--నెల్లూరు ప్రధాన రహదారిలోని పి.పి.కుంట అటవీ మార్గంలో రాత్రి వేళల్లో పశువులు, అడవి జంతువులు తరచూ రోడ్లపైకి రావడం వల్ల ఇటువంటి ప్రమాదాలు నిరంతరం జరుగుతున్నాయని, రాత్రి ప్రయాణాల సమయంలో డ్రైవర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కల్లూరులో మహానాడు ఉత్సాహం

**- రెండో రోజు ఘనంగా కార్యక్రమం**

**- ఎన్టీఆర్‌కు నివాళులు**

**- కార్యకర్తల్లో నూతన ఉత్సాహం**



నంద్యాల, : మహానాడు--2026 కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు నంద్యాల జిల్లా కల్లూరు మండలం క్లస్టర్--1 పరిధిలోని దూపాడులో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి గౌరు చరిత రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడిగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ సిద్ధాంతాలు, మహానాడు ప్రాధాన్యత, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు మాట్లాడారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా తెలుగు దేశం పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల సేవలను నాయకులు అభినందించారు. మహానాడు కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువై పార్టీ భావజాలాన్ని విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్లస్టర్ ఇంఛార్జీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. సభా ప్రాంగణం పార్టీ జెండాలు, నినాదాలతో సందడిగా మారింది. ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ కార్యకర్తలు హర్షధ్వానాలు చేశారు. మహానాడు ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకే తెలుగు దేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో పార్టీ మరింత ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కంచికచర్లలో మహానాడు సందడి

**- వర్చువల్ సమావేశంలో ఉత్సాహం**

**- ఎన్టీఆర్ సేవలకు ఘన నివాళులు**

**- సీనియర్ కార్యకర్తలకు సన్మానం**



ఎన్టీఆర్ జిల్లా, : కంచికచర్ల మండలంలోని కంచికచర్ల టౌన్ ఓసి క్లబ్‌లో క్లస్టర్--9 పరిధిలో నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడని నాయకులు కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. మహానాడు వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి తంగిరాల సౌమ్య ఆనందాన్ని పంచుకున్నారు. సభలో మాట్లాడిన ఆమె తెలుగు దేశం పార్టీ విశిష్టతను వివరించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి సేవలు పార్టీ అభివృద్ధికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, క్లస్టర్ యూనిట్ కన్వీనర్లు, సహ కన్వీనర్లు, పోలింగ్ బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభా ప్రాంగణం పార్టీ జెండాలు, నినాదాలతో సందడిగా మారింది. మహానాడు కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువై పార్టీ భావజాలాన్ని విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# జిల్లాలో “ఫేస్ వాష్ అండ్ గో” కార్యక్రమం

**- నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

**- జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు**

**- శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి**



నెల్లూరు, : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా “ఫేస్ వాష్ అండ్ గో” పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిఘా పెంచినట్లు అధికారులు తెలిపారు. ముఖ్య కూడళ్లు ,, ప్రజా రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను మోహరించినట్లు వెల్లడించారు. జిల్లాలో నేరాలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నిఘా కెమెరాలు, డేటా విశ్లేషణ ద్వారా అనుమానాస్పద కదలికలను గుర్తించే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు. అనుమానాస్పద వ్యక్తులు, ఘటనలపై వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థంగా నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నేరాల సంఖ్య తగ్గించడమే కాకుండా ప్రజల్లో నమ్మకం పెంపొందించడంపై దృష్టి పెట్టామని పోలీసులు తెలిపారు. యువత నేరాల బాట పట్టకుండా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. శాంతియుత వాతావరణం కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా పోలీస్ శాఖ స్పష్టం చేసింది. నేరాల నియంత్రణలో భాగంగా ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి

**- ఘనంగా నిర్వహించిన వేడుకలు**

**- చిత్రపటానికి నివాళులు**

**- సేవలను స్మరించిన అధికారులు**



నంద్యాల,: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడని అధికారులు కొనియాడారు. రాజకీయ రంగంలోనే కాకుండా ప్రజా సేవలో కూడా ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. జయంతి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. సమాజ సేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో సాగింది. ఎన్టీఆర్ ఆశయాలు ప్రజలకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్‌కు ప్రత్యేక స్థానం ఉందని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు. సినీరంగం, రాజకీయ రంగాల్లో ఆయన సృష్టించిన ప్రభావం అపారమని కొనియాడారు. ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో కొనసాగింది. అధికారులు, సిబ్బంది ఎన్టీఆర్ సేవలను గుర్తుచేసుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ప్రజా నాయకుడిగా ఆయన చూపిన మార్గం ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# తాళ్లూరులో డిజిటల్ మహానాడు సందడి

**- రెండో రోజు ఉత్సాహంగా వేడుకలు**

**- ఎన్టీఆర్ జయంతి ఘన నిర్వహణ**

**- కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్**



ప్రకాశం, : తాళ్లూరు మండలం క్లస్టర్--9 పరిధిలోని తాళ్లూరు కొత్తపాలెంలో నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు వేడుకలు రెండో రోజు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో దర్శి తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడిగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. మహానాడు వేడుకలతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం కనిపించిందని నాయకులు తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చ జరిగింది. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా తెలియజేయాలని నాయకులు పేర్కొన్నారు. డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. మంగళగిరిలో జరుగుతున్న ప్రధాన మహానాడు కార్యక్రమాన్ని డిజిటల్ తెరల ద్వారా వీక్షిస్తూ నాయకుల ప్రసంగాలకు హర్షధ్వానాలతో స్పందించారు. పార్టీ జెండాలు, నినాదాలతో సభా ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్లస్టర్ ఇంఛార్జీలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. మహానాడు ద్వారా పార్టీ శ్రేణుల్లో మరింత ఐక్యత పెరిగిందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకే తెలుగు దేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

# బాపట్లలో ప్రత్యేక పోలీస్ తనిఖీలు

బాపట్ల : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు అక్రమ రవాణాను అరికట్టేందుకు బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, పట్టణ ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వాహనాలు, పత్రాలు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికారులు తెలిపారు. అక్రమ రవాణా, నేర కార్యకలాపాలను అరికట్టడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. వాహనదారులకు హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా నిరంతరం గస్తీ, తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

Published and Owned by Banaganapalli Shaik Khajamohiddin, Printed at M/s. VSAR PUBLICATIONS, D.No. 4-50, NEHRU ROAD, PRODDATUR, Y.S.R., ANDHRA PRADESH - 516360. and Published from D.No. 4-50, NEHRU ROAD, PRODDATUR, Y.S.R., ANDHRA PRADESH - 516360 Editor : Banaganapalli Shaik Khajamohiddin, PRGI No. APTEL/26/A4268, Cell No: 9491430896, E-mail: b.s.khajamohiddin@gmail.com